# సూర్య

www.suryaa.com

రంగారెడ్డి-వికారాబాద్ మేడ్చల్

మంగళవారం 25 జూన్ 2024

పేజీలు : 12


## రైతులకు ఇబ్బందులు తీర్చేలా పని చేయాలి


### – అధికారుల సమావేశంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



షాద్‌నగర్, మేజర్ న్యూస్ (జూన్ 24): రైతులకు ఇబ్బందులు తీర్చేలా పని చేయాలని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. రెవెన్యూ డివిజన్ అధికారుల సమావేశంలో షాద్‌నగర్ ఆర్డీఓ వెంకట మాధవ రావుతో కలిసి ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. మిగతా 2లో

### కిడ్నాపర్ల చెర నుంచి

## మీ పిల్లలు జాగ్రత్త



2 లో

జల్‌పల్లి,మేజర్ న్యూస్ (జూన్ 24):రోజురోజుకి జల్ పల్లిలో చిన్నారుల కిడ్నాపర్లు రెచ్చి పోతున్నారు. తమ పిల్లలని బయటికి పంపించాలంటేనే తల్లిదండ్రులు భయపడుతున్నారు.జల్ పల్లి మున్సిపాలిటీ పరిధి శ్రీరామ కాలనీలో గత రాత్రి ఆదివారం 23న ఓ అఘాంతకుడు నాలుగేళ్ల చిన్నారిని కిడ్నాప్ చేసే ప్రయత్నం చేశాడు.

## ప్రజావాణికి పోటెత్తిన ప్రజలు...

- దాదాపు 500 ఫిర్యాదులు..?
- ప్రజా ఫిర్యాదులను పెండింగ్‌లో పెట్టకుండా
- త్వరగా పరిష్కరించాలని ఆదేశించిన కలెక్టర్ ప్రతీక్ జైన్



ప్రజావాణిలో ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరిస్తున్న కలెక్టర్ ప్రతీక్ జైన్.

వికారాబాద్‌జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(జూన్24)ః ప్రజా ఫిర్యాదులను పెండింగ్ ఉంచకుండా సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు.సోమవారం కల్లెక్టరేట్‌లోని సమావేశము హాలునందు ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమానికి తమ సమస్యలు తెలిపేందుకు జిల్లాలోని ప్రజలు పోటెత్తారు.దాదాపు 500 మందికి పైగా ప్రజలు తమ సమస్యలను ప్రజావాణిలో ఫిర్యాదు చేసినట్లు తెలుస్తుంది.కాని అధికారుల లెక్క ప్రకారం ప్రజావాణికి జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు సుమారుగా 250 వరకు ఫిర్యాదులు సమర్పించారని,వాటిలో ధరణి కి సంబంధించిన భూ సమస్యలపై, ఆసరా పెన్షన్లు , ఇరిగేషన్ , వికలాంగుల శాఖ , జిల్లా పంచాయతి , మరియు ఇతర సమస్యలకు సంబంధించి దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. వివిధ మండలాలకు సంబంధించిన పలు గ్రామాల ప్రజలు ఇచ్చిన భూ సమస్యలపై పిర్యాదులను పరిశీలించారు. ప్రజావాణి ద్వారా వచ్చిన పిర్యాదులను పెండింగ్ ఉంచకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేయాలనీ అధికారులను కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆదేశించారు. భూ సమస్యలకు సంబంధించిన ఫిర్యాదులను సంబంధిత అధికారులకు పంపి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని పిర్యాదుదారులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ ,జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలి

3 లో

★ జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జూన్ 24)ః వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్థ్య వైద్య ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు.

### ఆర్ అండ్ బి డబుల్ రోడ్డు నిర్మాణంలో..

## పేదలకు ఒక న్యాయం.. పెద్దలకు ఒక న్యాయమా..!



రోడ్డు విస్థరణలో షాపింగ్ కాంప్లెక్స్‌లు తొలగించకపోవడంతో ఇరుకుగా మారిన డబుల్‌రోడ్డు

- షాద్‌నగర్ రోడ్డులోని చెరువుకట్ట నుండి సందబావి వరకు 60ఫీట్ల వెడల్పుతో కొనసాగుతున్న ఆర్అండ్ బి డబుల్‌రోడ్డు నిర్మాణ పనులు
- చెరువుకట్ట వద్ద అలుగుపై పాత వంతెనతో పాటు అధనంగా మరో రెండు కొత్త వంతెనల నిర్మాణం
- డబుల్‌రోడ్డు మధ్యలో నుండి ఇరువైపులా30ఫీట్ల వెడల్పుతో సిసిరోడ్డు, అండర్‌డ్రైనేజీల ఏర్పాటు
- బస్టాండ్ నుండి షాద్‌నగర్ రోడ్డులో ఎడమవైపు తూతూమంత్రంగా దుకాణాల నిర్మాణాలు తొలగింపుతో ఇరుకుగా మారుతున్న డబుల్‌రోడ్డు
- కుడివైపున ఉన్న పేదల ఇండ్లను నిర్దయగా కూల్చి సిసి, డ్రైనేజీ నిర్మించిన అధికారులకు ఎడమవైపున నిర్మాణాలు తొలగించకపోవడంలో ఆంతర్యమేమిటంటున్న స్థానికులు
- డబుల్‌రోడ్డు నిర్మాణంలో పేదలకు ఒక న్యాయం, పెద్దలకు ఒక న్యాయమన్నట్లుగా వ్యవహరిస్తున్న ఆర్ అండ్‌బి అధికారుల తీరుపై మండిపడుతున్న స్థానికులు



వంతెనలకు ఆనుకొని నిర్మించిన సిసిరోడ్డు– ఆ పక్కనే కూల్చకుండ వదిలేసిన దుకాణాలు



నిబంధనల మేరకు 21 ఫీట్లమేర నిర్మాణాలు తొలగింపుకు అధికారులు ఇచ్చిన మార్కింగ్

ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (జూన్ 24): ఆమనగల్లు సురసముద్రం చెరువుకట్ట నుండి సందబావి వరకు యేండ్ల కాలంగా అపరిష్కృ తంగా వున్న ఆర్ అండ్ బి డబుల్ రోడ్డు నిర్మాణ పనులు గత యేడాది ప్రారంభం కావ డంతో ఆమనగల్లు పట్టణంతో పాటు వివిధ మండలాల ప్రజలు, ప్రయా ణి కులు, వాహనదారులు సంతోషపడ్డారు. మిగతా 2లో

## ఒకే భవనంలో ఐదు తరగతులు

★ శిథిలావస్థలో పాఠశాల ★ విద్యార్థులకు పొంచి ఉన్న ప్రమాదం



యాలాల మేజర్ న్యూస్ (జూన్ 24) మండల పరిధిలోని రేండ్లగడ్డతండాలో నిరుపేద గిరిజన విద్యార్థులకు ఉత్తమ విద్యను అందించాలనే ప్రభుత్వ లక్ష్యంతో గిరిజన గ్రామాల్లో పక్కా భవనాలు ఏర్పాటు చేసి వారికి విద్యను అందిస్తున్న ప్రభుత్వ ఆశయం గొప్పదే అయినప్పటికీ పాలకుల నిర్లక్ష్యమో,అధికారుల పర్యవేక్షణ లోపమో తెలియదు కానీ ఆ భవనాలు సమస్యలకు నిలయంగా మారాయి. మిగతా 3లో

# కిడ్నాపర్ల చెర నుంచి మీ పిల్లలు జాగ్రత్త

జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూన్ 24):రోజురోజుకి జల్ పల్లిలో చిన్నారుల కిడ్నాపర్లు రెచ్చిపోతున్నారు.తమ పిల్లలని బయటికి పంపించాలంటేనే తల్లిదండ్రులు భయపడుతున్నారు.జల్ పల్లి మున్సిపాలిటీ పరిధి శ్రీరామ కాలనీలో గత రాత్రి ఆదివారం 23న ఓ అఘాంతకుడు నాలుగేళ్ల చిన్నారిని కిడ్నాప్ చేసే ప్రయత్నం చేశాడు.చిన్నారిని తీసుకెళ్లే సమయంలో స్థానికంగా ఉన్న ఓ వ్యక్తి ఆ చిన్నారిని గుర్తించి ఆ పాపని ఎక్కడికి తీసుకెళ్తున్నావని కిడ్నాపర్ని ప్రశ్నించాడు.ఆ కిడ్నాపర్ పొంతన లేని సమాధానం చెప్పడంతో చిన్నారి తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చాడు.అప్పటికే తమ పాప కనిపించడం లేదని ఆ తల్లిదండ్రులు వెతుకుతున్న సమయంలో సమాచారం అందడంతో అక్కడికి చేరుకున్న చిన్నారి తల్లిదండ్రులు తమ పాపను తీసుకొని కిడ్నాపర్ ను పట్టుకొని దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. అయితే ఇలాంటి ఘటనలు రెండోసారి జరగడంతో శ్రీరామ కాలనీలో స్థానికంగా ఉన్న చిన్నారుల తల్లిదండ్రులు భయాందోళనకు గురవుతున్నారు.తమ పిల్లలను బయటకు పంపించిన,ఆడుకుంటున్న సమయంలో ఎవరైనా కిడ్నాప్ చేస్తారేమోనని భయపడుతున్నారు.ఇటీవలే ఇలాంటి ఘటన ఈనెల 19న ఓ ఆరేళ్ల బాలుడిని తన సమీప బంధువే కిడ్నాప్ చేసి పార్దివాడలో గల నిర్మానుష ప్రాంతంలో ఓ చెట్ల పొదల్లో నిర్బంధించాడు.సమయానికి పోలీసులు స్పందించి కిడ్నాపర్ చెర నుంచి బాలుడిని రక్షించారు.ఆ ఘటన మరువకముందే మరోసారి నాలుగేళ్ల చిన్నారిని కిడ్నాప్ చేసే ప్రయత్నం జరిగిందని శ్రీరామ కాలనీలో ఉండే ప్రజలు ఆవేదన చెందుతున్నారు.వారంలో రెండుసార్లు చిన్నారులను కిడ్నాప్ చేసే ప్రయత్నం జరిగిందని,ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పోలీసులు గట్టి నిగా పెంచాలని కోరుతున్నారు శ్రీరామ కాలనీ ప్రజలు.



శ్రీరామ కాలనీలో పలు ప్రాంతాల నుంచి వచ్చి పరిశ్రమలో పని చేసు కుంటూ నివాసం ఉం టుం టారు. ఎవరు ఏలాంటి వ్యక్తులో గుర్తు పట్టలేని పరిస్థితి ఇక్కడ నెలకొంది. పోలీసులు కాలనీలో గట్టి నిఘా పెంచి,రాత్రి సమయంలో గస్తి ఎక్కువగా నిర్వహించాలి.అలాగే కాలనీలో పలు ప్రాంతాలలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసే విధంగా కృషి చేయాలి. శ్రీరామ కాలనీ స్థానికుడు...కె.శ్రీకాంత్




ఇటీవల జరిగిన కిడ్నాప్ లను దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక చర్యలు చేపడుతున్నాం. శ్రీరామ కాలనీలో పోలీస్ నిఘా ఎక్కువగా ఏర్పాటు చేస్తున్నాము.జల్ పల్లి మున్సిపాలిటీ ప్రాంతాల ప్రజలు,చిన్నారుల తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలి. వీధి బయట చిన్నారులు ఆడుకునే సమయంలో తల్లిదండ్రులు తోడుగా ఉండాలి.కాలనీలలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి.ఎవరైనా అపరిచితులు,అనుమానాస్పద వ్యక్తులు కనిపించిన డయల్ 100 కు లేదా స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలి.

పహాడీ షరీఫ్ ఇన్స్పెక్టర్ గురువారెడ్డి

### ఆర్ అండ్ బి డబుల్ రోడ్డు నిర్మాణంలో..

# పేదలకు ఒక న్యాయం.. పెద్దలకు ఒక న్యాయమా..!

**మొదటిపేజీ తరువాయి...** 66 ఫీట్ల వెడల్పుతో నిర్మించాల్సిన ఈ రోడ్డుతో తమ ఇండ్లు, దుకాణాలను కోల్పోయి రోడ్డునపడతామని స్థానికులు అప్పటి ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్‌ను ఆశ్రయించడంతో సంబంధితశాఖ అధికారులతో మాట్లాడి 60ఫీట్ల వెడల్పుతో రోడ్డు నిర్మాణ పనులు చేపట్టేందుకు సూచంచారు. ఇందుకు రోడ్డు పక్కన దుకాణాలు కలిగిన వ్యాపారస్థులు, కాలనీవాసులు కూడ అంగీకరించడంతో గత యేడాది సురసముద్రం చెరువుకట్ట నుండి డబుల్‌రోడ్డు నిర్మాణ పనులు ఆరంభమయ్యాయి. కాగా ఈ రహదారిలో చెరువు కట్ట సమీపంలోని అలుగుపై ఉన్న వంతెన శిథిలావస్థకు చేరడంతో ఈ వంతెనతో పాటు అధనంగా మరో రెండు కొత్త వంతెనల నిర్మాణ పనులు జోరుగా సాగుతున్నాయి. ఈ క్రమంలో రోడ్డు మధ్య నుండి ఇరువైపులా 30 ఫీట్ల వెడల్పుతో నిర్మాణం చేపట్టాల్సిన ఆర్ అండ్ బి అధికారులు మాత్రం ఈ రోడ్డుకు కుడివైపున చెరువుకట్ట వైపు ఉన్న ఇండ్లు, దుకాణాలను నిర్ధయగా తొలగించి ఇప్పటికే సిసిరోడ్డు నిర్మాణం పూర్తిచేశారు. రోడ్డుకు ఇదే వైపున వంతెలను ఆనుకొని ఉన్న కొన్ని దుకాణ సముదాయాలతో పాటు గృహాలను తొలగించకపోవడం పట్ల స్థానికులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా బస్టాండ్ నుండి షాద్‌నగర్ వైపు వెళ్ళే ఈ రోడ్డుకు కుడివైపున నిబంధనలు గాలికొదిలో లేక బడా వ్యాపారుల ప్రలోభాలకు తలొగ్గో తెలియదు కాని ఆర్ అండ్ బి అధికారులు మాత్రం సదరు బడా వ్యాపారులు, దుకాణదారులకు మేలు చేసేలా ఏకంగా రోడ్డు అలైన్‌మెంట్‌నే మార్చేసి రోడ్డు ఇరుకుగా మారుతున్నప్పటికి కొన్ని షాపింగ్ కాంప్లెక్స్‌లను తొలగించకపోవడం తీవ్ర విమర్శలకు దారితీస్తున్నది. ప్రభుత్వ నిబంధనల మేరకు డబుల్‌రోడ్డు నిర్మాణం చేయాల్సిన అధికారులు రోడ్డుకు చెరువు కట్ట వైపు ఉన్న పేదల ఇండ్లు, దుకాణాలను నిర్ధయగా కూల్చి డ్రైనేజీ, సిసి రోడ్డు నిర్మాణం చేపట్టగా పేదలకు ఒక న్యాయం, పెద్దోల్లకు ఒక న్యాయమన్న చందంగా డబుల్‌రోడ్డుకు మరోవైపున మాత్రం రోడ్డు నిర్మాణానికి అడ్డొస్తున్న షాపింగ్ కాంప్లెక్స్‌లు, ఇండ్లను తొలగించకపోవడం వెనుక మతలబు ఏంటని వాహనదారులు, స్థానికులు ప్రశ్నిస్తున్నారు. కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, జిల్లా ఉన్నతాధికారులు స్పందించి షాద్‌నగర్ – ఆమనగల్లు డబుల్‌రోడ్డు విస్తరణలో పక్షపాతం చూపకుండ నిబంధనల మేరకు రోడ్డు వెడల్పు పనులు పూర్తిచేసేలా చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేస్తున్నారు.ఈ విషయమై ఆర్‌అండ్‌బి ఏ.ఇ రవితేజను సోమవారం మేజర్‌న్యూస్ ఫోన్‌ద్వారా వివరణ కోరేందుకు యత్నించగా ఆయన ఫోన్ లిఫ్ట్ చేయకపోవడం గమనార్హం.

## గుండెపోటుతో గౌడసంఘం నాయకుడి మృతి

★నివాళులర్పించి గౌడసంఘం తాలుకా, గ్రామకమిటీల ఆధ్వర్యంలో మృతుడి కుటుంబానికి రూ.10వేల ఆర్థిక సహాయం



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూన్ 24): మాడ్గుల మండలం ఇర్విన్ గ్రామానికి చెందిన గౌడసంఘం నాయకుడు కొప్పుల రాములుగౌడ్ (46) గుండెపోటుకు గురై ఈనెల 23న మధ్యాహ్నం మృతిచెందాడు. మృతుడికి భార్య అలివేలుతో పాటు ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. రాములుగౌడ్ మృతివార్త తెలుసుకున్న గౌడ సంక్షేమ సంఘం తాలూకా అధ్యక్షులు చుక్క అల్లాజిగౌడ్, తాలూకా గౌడ సంక్షేమ సంఘం మాజీ అధ్యక్షులు ఆయిల్ల శ్రీనివాస్‌గౌడ్, ఇర్విన్ మాజీ సర్పంచ్ గాదేమోని యాదయ్య గౌడ్, గౌడ సంక్షేమ సంఘం మాడ్గుల మండల అధ్యక్షులు గౌని న ర్సింహ్మాగౌడ్‌లు స్థానిక నాయకులతో కలిసి సోమవారం రాములు మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబీకులను ఓదార్చి గౌడసంక్షేమ సంఘం తాలుకా కమిటీ అధ్వర్యంలో 5వేల రూపాయలు, అదే విధంగా గ్రామకమిటి ఆధ్వర్యంలో 5వేల రూపాయలు మొత్తం పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గౌడసంఘం నాయకులు కొప్పుల వెంకటయ్యగౌడ్, చుక్కా నిరంజన్ గౌడ్, గౌని అరవింద్‌గౌడ్, గుండె ఎల్లయ్యగౌడ్, గాదేమోని దళపతి గౌడ్, మాదాసు వెంకటయ్య గౌడ్, కొప్పుల శ్రీనివాస్‌గౌడ్, కొప్పుల శివరాజ్‌గౌడ్, గాదేమోని మల్లేష్ గౌడ్, గాదేమోని చంద్రశేఖర్‌గౌడ్, శ్రీశైలంగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

★పహాడీ షరీఫ్ ఎస్ఐ శ్రీనివాస్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూన్ 24):విద్యార్థులు మాదక ద్రవ్యాలకు అలవాటు పడితే అది జీవితాన్నే నాశనం చేస్తుందని పహాడీ షరీఫ్ ఎస్ఐ శ్రీనివాస్ అన్నారు. డ్రగ్స్ వాడకంపై జరిగే అనర్థాలపై సోమవారం జల్ పల్లి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పహాడీషరీఫ్ పోలీసులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై శ్రీనివాస్ మాట్లాడుతూ. డ్రగ్స్ వాడకంతో తలెత్తే పరిమాణాలను ఎస్సై వివరించారు.విద్యార్థులు డ్రగ్స్ బారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండి తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను గౌరవించాలని అన్నారు.

# రైతులకు ఇబ్బందులు తీర్చేలా పని చేయాలి

**మొదటిపేజీ తరువాయి...** ప్రభుత్వ భూములను కాపాడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని, అదే సమయంలో నిరుపేద, సన్నకారు రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా అన్ని విధాలుగా చర్యలు తీసుకోవాలన్నారు. నియోజకవర్గంలో సర్వేయర్ల సమస్య లేకుండా చూస్తానని, అందుకోసం ప్రభుత్వంతో చర్చించి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. రైతుల భూముల్లోకి వెళ్లే రహదారుల విషయంలో గతంలో మాధిరిగానే కొనసాగాలన్నారు. అదేవిధంగా నందిగామ మండలంలో భూదాన్ భూములకు సంబంధించి మీడియాలో వచ్చిన కథనాలతోపాటు సంబంధిత అధికారులు నివేధికలను తనకు పంపించాలని ఆర్డీఓ సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వభూమి అక్రమ పట్టాలపై తహసీల్దార్‌కు ఫిర్యాదు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూన్ 24): ఆర్కపల్లి గ్రామపంచాయతి శివారులోని సర్వేనెంబర్ 65లో గల ప్రభుత్వ భూమిని కొందరు అక్రమ పట్టాలు చేసుకున్నారని కొందరు గ్రామస్థులు సోమవారం తహసీల్దార్ సునిల్‌కు ఫిర్యాదుచేశారు. సమగ్ర విచారణ చేపట్టి ప్రభుత్వ భూమిని అర్హులైన భూమిలేని పేదలకు పంచేలా చూడాలని కోరుతూ వారు వినతిపత్రం అందజేశారు. వినతిపత్రం అందజేసినవారిలో మాజీ సర్పంచ్ దండు వెంకటయ్యగౌడ్, తాజా మాజీ ఉపసర్పంచ్ యాచారపు బిక్కు గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు దండు శేఖర్‌గౌడ్, బిజెపి జిల్లా కార్యదర్శి దండు శ్రీనివాస్ గౌడ్, గ్రామస్థులు ఏర్పుల నాగయ్య, మేడ చిన్న పోచయ్య, ఏర్పుల యాదయ్య, గ్యార మహేందర్, తోలు జంగయ్య, తోలు ఎల్లయ్య, యాచారపు రాములు గౌడ్, తోలు చిన్న జంగయ్య, మేడ సైదులు, మేడ రమేష్ , మేడ రాజు తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి నవీన్‌గౌడ్ ఆర్థిక సహాయం



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూన్ 24): మాడ్గుల మండలం నల్లజెర్వు గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త తల్లి పెంటమల్ల జంగమ్మ గతకొంత కాలంగా అనారోగ్యంతో బాదపడుతూ వారంరోజుల కిందట మృతిచెందింది. ఈమేరకు సోమవారం నిర్వహించిన కార్యక్రమానికి కాంగ్రెస్ నాయకులు వడ్డేపల్లి నవీన్‌గౌడ్ హాజరై మృతురాలి కుటుంబీకులను పరామర్శించి వ్యక్తిగతంగా 3వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా మృతురాలి కుటుంబానికి తనవంతు సహకారం ఎల్లవేళలా ఉంటుందని భరోసానిచ్చారు. జంగమ్మ కుటుంబీకులను పరామర్శించినవారిలో నల్లచెరువు గ్రామ కాంగ్రెస్ నాయకులు కట్ట మైసయ్య, బోదాసు శ్రీశైలం, రమేష్, జంగయ్య, కృష్ణయ్య, లక్ష్మయ్య, యాదయ్య, వెంకటయ్య, పెద్దయ్య, అంతయ్య తదితరులు ఉన్నారు.

## టిపిసిసి కార్యదర్శిని సత్కరించిన విజయడైరీ నూతన చైర్మన్



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూన్ 24): మాడ్గుల విజయడైరీ నూతన చైర్మన్‌గా ఎన్నికైన బొజ్జ సాయిరెడ్డి సోమవారం కాంగ్రెస్ సీనియర్‌నేత సూధిని కొండల్‌రెడ్డితో తెలంగాణప్రదేశ్ కాంగ్రెస్ కమిటి కార్యదర్శి, మాడ్గుల మాజీ ఎంపిపి సూధిని రాంరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి సత్కరించినట్లు చెప్పారు. ఈ మేరకు విజయడైరీ అభివృద్ధికి, పాడిరైతులకు మేలు చేకూరేలా తోడ్పాటు నందించాలని కోరుతూ రాంరెడ్డిని సత్కరించినట్లు ఆయన వివరించారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలి


జిల్లా కలెక్టర్ అభిషేక్ అగస్త్య

మొదటిపేజీ తరువాయి...
సోమవారం జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో సీజనల్ వ్యాధుల పట్ల వివిధ శాఖల అధికారులు అనుసరించాల్సిన విధానాలపై కో-ఆర్డినేషన్ కమిటీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో గ్రామాల్లో నీరు నిల్వ ఉండకుండా చూడాలన్నారు. ప్రతి శుక్రవారం డ్రై డే పాటించి అవసరమైన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. నీరు నిలువ ఉన్న చోట అవసరమైన మందు పిచికారి చేయాలన్నారు.దోమల ద్వారా వ్యాప్తి చెందే వ్యాధులైన మలేరియా, టైఫాయిడ్, చికెన్ గున్యా, డెంగ్యూ, బోదకాలు, మెదడు వాపుతో పాటు ఇతర వ్యాధులను అరికట్టడానికి ఎప్పటికప్పుడు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాలలో ఇండ్ల చుట్టూ నీరు నిల్వ ఉండకుండా చూసుకునే విధంగా ప్రజల్లో అవగాహన కల్పించాలని, దీనికోసం ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించాలని పంచాయతీ శాఖను ఆదేశించారు. ఎక్కువగా నీళ్లు నిల్వ ఉండే చోట మత్స్యశాఖ ఆధ్వర్యంలో గంబుసియా చేపలు పెంచడం లాంటి కార్యక్రమాలు చేయాలన్నారు. మిషన్ భగీరథ ద్వారా అందించే త్రాగునీటిలో కలుషితం లేకుండా చూడాలన్నారు. వ్యాధుల నివారణ కోసం పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత కూడా అవసరమని పాఠశాలల్లో విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. పాఠశాలలు, రెసిడెన్సియల్ హాస్టల్లో విద్యార్థుల ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు వహించాలన్నారు. హాస్టల్లో తనిఖీ చేసి పరిసరాలు శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని విద్యాశాఖని ఆదేశించారు. సహజంగా వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రభలే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.ప్రోగ్రాం అధికారిణి డాక్టర్:సంధ్యా రాణి వర్షాకాలంలో వాతావరణంలో చోటు చేసుకునే మార్పుల ఫలితంగా సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్, చికెన్ గున్యా వంటి వ్యాధులతో పాటు విష జ్వరాలు ప్రభలే అవకాశం అధికంగా ఉంటుందని ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు కాచి వడగాచిన నీటిని తీసుకోవాలని ప్రతి శుక్రవారం ఫ్రైడే -డ్రైడే కార్యక్రమాల అధికారులకు పర్సెంటేషన్ ఇచ్చారు.సీజనల్ వ్యాధుల పట్ల పలు అంశాలపై ఎప్పటికపుడు ప్రజలకు అవగాహన కల్పించాలని సంబంధిత శాఖల అధికా రులను అదనపు కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో రెండు విభాగాలకు చెందిన డిప్యూటీ జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారులు,జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య , జిల్లా పబ్లిక్ రిలేషన్ అధికారి అనురాధ, జిల్లా విద్యాశాఖ అధికారి, ప్రాజెక్ట్ డైరెక్టర్ ఐసిడిఎస్, అసిస్టెంట్ డైరెక్టర్ ఫిషరీస్ పూర్ణిమ సింఘ్, డిప్యూటీ డైరెక్టర్ ( ఎస్టీ అండ్ బిసి సంక్షేమం), ప్రాజెక్ట్ డైరెక్టర్ సాంబ శివరావు,జిల్లా ప్రోగ్రాం అధికారులు, మున్సిపల్ కమిషనర్ లు తదితరులు పాల్గొన్నారు.

# ఒకే భవనంలో ఐదు తరగతులు

మొదటిపేజీ తరువాయి...



రేండ్లగడ్డతాండాలో గిరిజన తండాలో సుమారు మూడు దశాబ్దాల క్రితం నిర్మించిన ప్రాథమిక పాఠశాల భవనం శిథిలావస్థకు చేరింది.ఈ పాఠశాలలో ఒకటో తరగతి నుండి ఐదో తరగతి వరకు 70 మంది విద్యార్థులు చదువుతుండగా ఒకే గదిలో విద్యను అభ్యసిస్తూ వరండాలో మధ్యాహ్న భోజనం చేసున్నారు.ముందే వర్షకాలం వరండా,తరగతిగది శ్లాబ్‌లో ముందు భాగంలో ఇనుప రాడులు సిమెంట్ పెచ్చులూడి పడిపోతున్నాయి.ఏ సమయంలో ఎక్కడ పెచ్చులు మీదపడతాయోనని విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. వర్షాకాలం శ్లాబ్ నుంచి నీరు కారుతూ తరగతి గదుల్లో నీళ్లు నిల్వ ఉండడంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ... శిథిలావస్థకు చేరిన పాఠశాల భవనం గురించి ప్రజా ప్రతినిధులకు,అధికారులకు విన్నవించామని,అయినా ఫలితం లేదని అన్నారు.దీంతో విద్యార్థులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని విద్యను అభ్యసించాల్సిన పరిస్థితి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. కొత్త ప్రభుత్వంలో హయాంలోనైనా ప్రజా ప్రతినిధులు,అధికారులు స్పందించి శిథిలావస్థలో ఉన్న భవనాన్ని తొలగించి నూతన భవనాన్ని నిర్మించాలని కోరుతున్నామన్నారు.

# మాజీ ఎంపీటీసీ మహేష్ దారుణ హత్య



ఘట్కేసర్, మేజర్ న్యూస్(జూన్, 24):అదృశ్యమైన వ్యక్తి దారుణ హత్యకు గురైన సంఘటన ఘట్కేసర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఘట్కేసర్ పట్టణానికి చెందిన మాజీ ఎంపీటీసీ, రియల్ వ్యాపారి గడ్డం మహేష్(43) ఈనెల 17న బయటకు వెళ్లి తిరిగి రాకపోవడంతో అతడి సోదరుడు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.కాగా ఇదే ప్రాంతానికి చెందిన చిన్న, ప్రవీణ్ లు ప్లాట్ విషయంలో మహేష్ ను హత్య చేసి డంపింగ్ యార్డ్ వద్ద పూడ్చినట్లు పోలీసులకు తెలిపి లొంగిపోయారు. మహేష్ శవాన్ని వెలికి తీసి పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.



## జిల్లా పంచాయతీ కార్యదర్శుల

# అధ్యక్షులుగా కురెముల భాస్కర్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్(జూన్, 24):
మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, పంచాయతీ కార్యదర్శులు ఎన్నికలు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో జరిగాయి. ఇందులో, పంచాయతీ కార్యదర్శులు ఎన్నికల అధికారిగా టీఎన్జీవో,స్ కేంద్ర సంఘం కార్య వర్గ సభ్యుడు శశి కాంత్ రెడ్డి నిర్వహించారు .ముఖ్య అతిథులుగా మేడ్చల్ జిల్లా ఉద్యోగుల జె.ఏ.సి ఛైర్మెన్ బి. రవి ప్రకాష్ టీఎన్జీవో,స్ జిల్లా అధ్యక్షులు పాల్గొన్నారు. ఈ ఎన్నికల్లో పంచాయతీ కార్యదర్శు ల మేడ్చల్ జిల్లాఅధ్యక్షులుగా కె. భాస్కర్ పిఎస్ జిపి మునీరాబాద్,కార్యదర్శిగా డి.వేణుగోపాల్ రెడ్డి పీఎస్ జీపీ అవుషాపూర్, కోశాధికారిగా ఎన్.వెంకటరమణారెడ్డి పీఎస్ జిపి శ్రీరంగవరం,వైస్ ప్రెసిడెంట్ - (డబ్ల్యూ)గా పి. శోభారాణి పీఎస్ జిపి లక్ష్మాపూర్,జాయింట్ సెక్రటరీగా బి.సురేష్ రెడ్డి పీఎస్ జీపీ గోదుమ కుంట,ఆర్గనైజింగ్ సెక్రటరీగా కె. మోహన్ సింగ్ పిఎస్ జిపి ఉద్దమర్రి,ప్రచార కార్యదర్శిగా టి.మలికార్జున్ పిఎస్ జిపి కేశ్వాపూర్,కార్యనిర్వాహక సభ్యులుగా ఎస్. శిరీష్ పీఎస్ జిపి బాబాగూడ, బి. సుచిత శామ్యూల్ పీఎస్ జిపి మాధవర ంలు ఏక గ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో పంచాయ తీ కార్యదర్శుల రాష్ట్ర ఫోరమ్ అధ్యక్షులు మహేష్,పంచాయతీ కార్యదర్శుల రంగారెడ్డి జిల్లా ఫోరమ్ అధ్యక్షులు శ్రీకాంత్, మేడ్చల్ జిల్లా కార్యదర్శి భరత్ కుమార్, జిల్లా కోశాధికారి ఈఎస్ఎస్ గిరికాంత్ మరియు పంచాయతీ కార్యద ర్శులందరూ పాల్గొన్నారు.అనంతరం మేడ్చల్ జిల్లా పంచాయతీ కార్యదర్శుల ఫోరం జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన భాస్కర్ కు ఎన్నిక పత్రాన్ని జిల్లా పంచాయతీ అధికారి కొండా వెంకయ్య అందజేశారు.అనంతరం నూతనంగా ఎన్నికైన కమిటీకి అభినందనలతో శాలువ కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు.



# ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదుకు స్పంధించిన కలెక్టర్ ప్రతీక్ జైన్

- మర్పల్లిలో ప్రజల నుంచి అధిక డబ్బులు వసూలు చేస్తున్న మీ సేవా నిర్వహకులకు షోకాజ్ నోటీసులు అందజేత
- జిల్లాలోని మీ సేవా నిర్వహకులు ప్రభుత్వం నిర్దేశించిన రూసుం తీసుకోవాలని ఆదేశించిన కలెక్టర్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్ (జూన్24):ప్రజావాణిలో వచ్చిన ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదుకు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తక్షణమే స్పంధించారు. వికారాబాద్ జిల్లా మర్పల్లి మండలంలో మీ సేవా నిర్వాహకులు ప్రభుత్వం నిర్దేశించిన రుసుము కంటే ప్రజలతో అధికంగా డబ్బులు వసూలు చేస్తున్నారని ప్రజావాణి లో పిర్యాదు అందగా అట్టి పిర్యాదు కు స్పందించిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ వెంటనే సంబంధిత మీ సేవ నిర్వాహకులకు షో కాజ్ నోటీసులు జారీ చేశారు. షో కాజ్ నోటీసులు జారీ చేయడంతో పాటు జిల్లా లోని మీ సేవ కేంద్ర నిర్వాహకులు ప్రభుత్వం నిర్దేశించిన రుసుమునే మాత్రమే వసూలు చేయాలనీ, ప్రజలను ఇబ్బందులకు గురి చేయవద్దని ఆదేశించారు.

# విద్యార్థులకు బ్యాగులను పంపిణీ చేసిన సింజంట్ కంపెనీ



శామీర్‌పేట, మేజర్ న్యూస్ (జూన్ 24) : కొల్తూరులో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సింజంట్ కంపెనీ ఆధ్వర్యంలో స్కూల్ బ్యాగులను పంపిణీ చేశారు. సోమవారం మూడు చింతలపల్లి మండలం కొల్తూర్ పరిధిలోని సింజంట ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీవారి ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, హరిజనవా ప్రాథమిక పాఠశాల, గ్రామపంచాయతీ వద్ద ఉన్న ప్రాథమిక పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులకు బ్యాగులను అంద చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ శిల్పా యాదగిరి, మాజీ ఉపసర్పంచ్ జైపాల్ రెడ్డి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నర్సింగారావు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు హరి శంకర్, రమాదేవి, మాజీ ఎంపిటిసి బొగ్గుల వెంకటేష్, కంపెనీ ప్రతినిధులు సుందర్ రెడ్డి, నారాయణ బట్, అంజన, అలోక్, సుందర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.




ది ఘట్కేసర్ రైతు సేవా సహకార సంఘం లిమిటెడ్
ఘట్కేసర్ మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా
మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మండలంలోని ఎదులాబాద్ గ్రామంలో సంఘం యొక్క దుకాణ సముదాయములు ఐదు మడిగెలు అద్దెకు ఇవ్వబడును. కావున ఆసక్తిగలవారు తేది: 28-06-2024 ఉదయం 10 గంటల లోపు దరఖాస్తు చేసుకోగలరు.
గోల్డ్ అప్రైజర్/ పూర్తి మదింపుదారులు కావలెను
సంఘంలో బంగారు ఋణములు ఇచ్చుటకు పూర్తి మదింపుదారులు గోల్డ్ అప్రైజర్ కావలెను. ఆసక్తి కలవారు తేది: 28-06-2024 ఉదయం 10 గంటల లోపు దరఖాస్తు చేసుకోగలరు.
ఇట్లు
మేనేజింగ్ డైరెక్టర్
ది ఘట్కేసర్ రైతు సేవా సహకార సంఘం ఘట్కేసర్
9676133104/7799819876

# గుర్రంగూడ స్మశానవాటిక రోడ్డు అభివృద్ధి గురించి కలెక్టర్ కు, ఎమ్మెల్యే సబితా రెడ్డికి వినతి

★బడంగ్పేట్ కార్పొరేషన్ 6వ, 7వ డివిజన్ల కార్పొరేటర్లు





బాలాపూర్ మేజర్ న్యూస్( జూన్ 24): గుర్రం గూడ గ్రామంలో స్మశాన వాటిక రోడ్డు అభివృద్ధి గురించి వేరువేరుగా కలెక్టర్ కు స్థానిక ఎమ్మెల్యే కు ఆర్డీవోకు వినతి పత్రాలు సమర్పించారు. మహేశ్వరం నియోజకవర్గం లోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ గుర్రం గూడ గ్రామంలో స్మశానవాటిక రోడ్ అభివృద్ధి గురించి స్థానిక కార్పొరేటర్లు గడ్డం లక్ష్మారెడ్డి దడిగ శంకర్ సోమవారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక్ కీ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డికి వేరువేరుగా వినతి పత్రాలు అందజేశారు. ఈ మేరకు పత్రికలకు ఒక ప్రకటన విడుదల చేస్తూ గుర్రం గూడ గ్రామంలో సర్వే నంబర్ 92లో 3.02 గుంటల విస్తీర్ణం గల భూమి స్మశాన వాటికకు కేటాయించడం జరిగిందని, ఆ గ్రామంలో సుమారు 60 కాలనీలలో 20వేల వరకు జనాభా ఉంటారని ఏదైనా కారణం చేత ఎవరైనా గ్రామంలో మరణిస్తే ఆ స్మశాన వాటికలోకి వెళ్లడానికి సరైన దారి లేక ఇరుకు రోడ్డు ఉన్నటువంటి పక్క కాలనీ నుండి చాలా మలుపులు తిరిగి వెళ్ళవలసి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక్కడ స్మశాన వాటికకు వెళ్ళుటకు సరైన దారి లేక స్మశాన వాటికలో సరియైన వసతులు లేక పక్కన ఉన్నటువంటి సాహెబ్ నగర్ స్మశాన వాటికకు సుమారు 7 కిలోమీటర్లు వెళ్ళవలసి వస్తుందని తెలిపారు. ఇందుకుగాను ప్రజలు ఇబ్బందుల దృష్ట్యా గుర్రం గూడ స్మశాన వాటిక అభివృద్ధి కొరకు 14వ ఆర్థిక సంఘం అమౌంటు నుండి 35 లక్షల రూపాయలు కేటాయించి మూడు సంవత్సరాలు గడిచిన ఎలాంటి అభివృద్ధికి నోచుకోక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని విన్నవించారు. దయచేసి స్మశాన వాటికకు గుర్రం గూడా- అల్మాస్గూడ ప్రధాన మార్గం నుండి స్మశాన వాటికకు నేరుగా 40 ఫీట్ల రోడ్ కేటాయించవలసిందిగా వారు వేరువేరుగా జిల్లా కలెక్టర్, నియోజకవర్గ శాసన సభ్యురాల తో పాటు ఆర్డిఓ ను కార్పొరేషన్ మేయర్ ను కూడా కోరారు. అదేవిధంగా స్మశాన వాటికకు తూర్పు పడమర దీర్ఘ చతురస్రాకారంగా చాలా పొడవుగా ఉన్నది కావున దానిని చతురస్రాకారంగా చేసి అన్ని రకాలుగా అభివృద్ధి చేయాలని స్థానిక కార్పొరేటర్లు గడ్డం లక్ష్మారెడ్డి దడిగ శంకర్ వినతి పత్రంలో కోరారు.

# మహేశ్వరంలో కోట్ల విలువచేసే భూములు కబ్జా

▶▶ భారీ ఎత్తున అక్రమ నిర్మాణాలు, ▶▶ మట్టి మాఫియాను పట్టించుకోని అధికారులు ▶▶ సునితాఆంధ్యానాయక్



మహేశ్వరం,మేజర్న్యూస్(జూన్ 24): మహేశ్వరం మండలంలోని పలు గ్రామాల్లో కోట్ల విలువ చేసే ప్రభుత్వ భూములు కబ్జాకు గుర వు తున్నాయని, మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే సహ కారంతో అక్రమార్కులు ఎక్కడ పడితే అక్కడ అక్రమ నిర్మాణాలు చేపడు తున్నారని మహేశ్వరం ఇంచార్జ్ ఎంపీపీ సునితా అంధ్యానాయక్ ఆరోపించారు. సోమవారం ఎంపీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో సునితాఆంధ్యానాయక్ మాట్లాడుతూ మాన్సాన్పల్లి సర్వే నెంబర్ 136, 140 లోని ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నా రెవెన్యూ యంత్రాంగం పట్టించు కోవడం లేదని అన్నారు. కల్వ కోల్. గంగారం, తుమ్మలూర్, నాగిరెడ్డిపల్లి, ఉప్పు గడ్డ తండ లో మట్టి మాఫియా విజృంభించి పెద్ద ఎత్తున మట్టి తరలిస్తున్నారని. అధికారులు మామూళ్లకు అలవాటు పడి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఈ విషయం పై ఉన్నత అధికారులు స్పందించి ప్రభుత్వ భూములకు రక్షణ కల్పించాలని డిమాండ్చేశారు. మన్సాన్ పల్లి వద్ద నిర్మించిన రెండు పడక గదుల ఇళ్లలో స్థానికేతరులకు అనర్హులకు బిఆర్ఎస్ నాయకులకు, అవకాశం ఇచ్చారని విచారణ జరిపించి పేదలకు న్యాయం చేయా లని లేని పక్షంలో రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి సమస్యను తీసుకెళ్తామని అన్నారు, ఎన్నికల ముందు మండలంలో అన్ని కులాల సంఘాలకు స్థలాలు కేటాయించి ఎన్నికల్లో లబ్ది పొందారని, కుల సంఘాలకు ఎలాంటి సర్టిఫికెట్లు ధృవ పత్రాలు ఇవ్వలేదని విమర్శించారు.

# నార్సింగి మున్సిపాలిటీలో అక్రమ నిర్మాణాల జోరు

– కోకాపేట్లో యదేచ్ఛగా కొనసాగుతున్న వైనం – చర్యలు తీసుకోవాలని కోరుతున్న స్థానికులు



గండిపేట్, మేజర్న్యూస్ (జూన్ 24) : నార్సింగి మున్సిపాలిటీ పరిధిలో అక్రమ నిర్మాణాల పేరుతో కోట్ల రూపాయల ఆదాయం గండి పడుతుంది. ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయం అధికారుల కక్కుర్తితో అధికారులు, ప్రజా ప్రతినిధులు వారి జేబులోకి మళ్లించుకుంటున్నారు. ఈ కోవలోనే నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని కోకాపేట్ ప్రాంతంలో 250 గజాలలో 7, 8 బహుళ అంతస్తుల నిర్మాణాల పేరున స్థానిక ప్రజా ప్రతినిధులు, మున్సిపల్ అధికారులు వసూళ్లకు తెగబడ్డారు. నిర్మాణదారులకు సలహాలు ఇచ్చి మరీ అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు. అలా చేసే నిర్మాణాల వల్ల ఒక్కో అంతస్తుకు రూ. 20 లక్షల నుంచి రూ. 30 లక్షల వరకు వసూలు చేస్తున్నారని బహిరంగంగా ఆరోపణలు వస్తున్నాయి. ఆ ఆరోపణలకు సాక్ష్యంగా కోకాపేట్లో అక్రమ నిర్మాణాలు నిలుస్తున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా పుట్టగొడుగుల్లా నిర్మాణాలు వెలుస్తున్నాయి. ఈ ప్రాంతంలో కనీసం కంటి తడుపు చర్యగా కూడా టౌన్ప్లానింగ్ అధికారులు తీసుకోవడం లేదని స్థానికులు తెలుపుతున్నారు. ఇదే మున్సిపాలిటీ పరిధిలోని ఈ మధ్య కాలంలో క్యాసిటీలో కఠినంగా వ్యవహరిస్తున్న టౌన్ప్లానింగ్ విభాగం అధికారులు కోకాపేట్ ప్రాంతంలో ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. టీఎస్బీపాస్ నిబంధనలకు విరుద్ధంగా 250 గజాలలో సెల్లార్ తీసి సెట్బ్యాక్లు లేకుండా 6, 7 అంతస్తుల భారీ నిర్మాణాలు చేపడుతున్నారు. అనుమతులేమో జీ ప్లస్ టూ.. నిర్మాణాలేమో 7 అంతస్తులు.. ఇలా నిర్మిస్తున్నారు. వీటి వెనుకాల ఎవరు ఉన్నారు అనే వాటిపై మున్సిపల్ శాఖ ఉన్నతాధికారులు దృష్టి సారించి నార్సింగి మున్సిపాలిటీలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. లేనిపక్షంలో ఈ అవకతవకలపై తామే మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు.



# నీట్ అవకతవకలపై ప్రభుత్వం కఠిన చర్యలు చేపట్టాలి

–బీఆర్ఎస్ యువనాయకులు రాచమల్ల సురేష్



శంషాబాద్, మేజర్న్యూస్ (జూన్ 24) : దేశవ్యాప్తంగా ఒక కుదుపు కుదిపేస్తున్న నీట్ పరీక్ష పత్రాల లీక్ వ్యవహారం మన భాకరత దేశంలో వైద్యపై వున్న నమ్మకాన్ని సహితం ప్రశ్నార్ధకంలో పడవేస్తుందని బీఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా యువజన విభాగం ఉపాధ్యక్షులు రాచమల్ల సురేష్ అన్నారు. నీట్ వ్యవహారంపై దేశవ్యాప్తంగా వేసిన కేసులు సుప్రీం కోర్టులోనే విచారం జరిపించలి. ఈ తప్పిదం ప్రభుత్వ నిర్లక్షం కారణమన్నారు. ఎంతోమంది విధ్యార్ధుల జీవితాలకు ముడిపడివున్న ఈ సమస్యను వెంటనే పరిష్కరించి వైద్య విధ్యార్ధులో ఆత్మస్తైర్యం నింపాలన్నారు. ఈ వ్యవహారాన్ని పాల్పడి విధ్యార్ధుల జీవితాలతో చలగాటమాడే వారిని కఠినంగా శిక్షించాలన్నారు. ప్రభూత్వం బాధ్యతాయుతంగా వ్యవరించి సమస్యను పరిష్కరించాలని రాచమల్ల సురేష్ సుచించారు. కేంద్ర ప్రభూత్వం తీరు దొంగలుపడ్డ ఆరునెలలకు మొల్కొన్న చందంగా వుందన్నారు. జరగాల్సిన నష్టం జరిగిన తరువాత నోరెల్లబెట్టారన్నారు. 1563 మంది విధ్యార్ధులకు మళ్లీ పరీక్ష నిర్వమించడంపై ప్రభూత్వ చిత్తశుద్ది ఏపాటో అర్ధమౌతుందన్నారు. నీటి విధ్యార్ధులకు ప్రభూత్వం భరోసా కల్పించాలన్నరారు. ఇలాంటి చర్యలు భవిష్యత్తులో పునావృతం కాకుండా మెరిట్ విధ్యార్ధులకు న్యాయం జరిగేలా ప్రభూత్వం కఠిన చర్యలు చేపట్టాలని రాచమల్ల సురేష్ అన్నారు.

# ఆరోగ్య కార్యక్రమాలు లబ్దిదారులకు అందేలా చూడాలి

–డిప్యూటీ డీఎంఅండ్హెచ్వో డా.దామోదర్



చేవెళ్ల,మేజర్న్యూస్(జూన్ 24) ఃకేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ఆరోగ్యకార్యక్రమాలను లబ్ధిదారులకు అందేలా చూడాలని డిప్యూటీ డీఎంఅండ్హెచ్వో డా.దామోదర్ అన్నారు. సోమవారం చేవెళ్లలోని డిప్యూటీ డీఎంఅండ్హెచ్వో కార్యాలయంలో ఎంఎల్హెచ్పీలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రభుత్వాలు అమలు చేస్తున్న ఆరోగ్య కార్యక్రమాలను లబ్ధిదారులకు అందేలా చూడాలని, ఓపి సేవ నిర్వహించాలని, గర్భిణీ స్త్రీలను పరిక్షించాలని, ప్రతి మంగళవారం, శుక్రవారం ఆరోగ్యమహిళా కార్యక్రమం నిర్వహించి అవసరమైన వారికి ఐరాన్స్ క్రోస్ ద్రావిడ్ను ఎక్కించే కార్యక్రమం చేయాలన్నారు. ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు సమయపాలన పాటించాలని విధుల పట్ల బాధ్యతతో నిర్వహించాలని సూచించారు. పాఠశాలలు, హాస్టల్లను తనిఖీ చేయాలని, కళ్లకలికల వ్యాధులు, జ్వరాలు వస్తే వెంటనే స్పందించి డివిజన్ కార్యాలయానికి తెలియజేయాలని సూచించారు. ప్రతి విద్యార్థి ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని, ప్రభుత్వ ఆరోగ్యకార్యక్రమాలు విజయవంతంగా క్షేత్రస్థాయిలో అందేలా కృషి చేయాలని తెలిపారు. ఆరోగ్యంపై ఇళ్లలో తనిఖీ చేపట్టాలని తెలిపారు. ఈసమావేశంలో సీహెచ్వోలు గోపాల్రెడ్డి, సంతోష, పీహెచ్వో బాలరామ్ తదితరులు ఉన్నారు.

# అయ్యప్ప దేవాలయ పునర్నిర్మాణానికి రూ.50 వేలు విరాళం

★విరాళదాత ముదిరాజ్ సంఘం మండలాధ్యక్షులు మేకం రాజు దంపతులను సత్కరించిన లయ నిర్వాహకులు



నందిగామ, మేజర్న్యూస్ (జూన్ 24):నందిగామ మండల కేంద్రం సమీపంలో పున ః నిర్మతమవుతున్న అయ్యప్పస్వామి దేవాలయానికి బిఆర్ఎస్ నేత, ముదిరాజ్ సంఘం మండలాధ్యక్షులు, మేకగూడ మత్స్య ప్రాథమిక సహకార సంఘం కార్యదర్శి, రైతు విభాగం అధ్యక్షుడైన మేకం రాజు 50వేల రూపాయలను విరాళంగా అందజేశారు. ఈ మేరకు తన సతీమణి మేకం మల్లీశ్వరి, కుటుంబసభ్యులతో కలిసి విరాళం నగదును ఆలయ నిర్వాహకులు, అయ్యప్ప గురుస్వామి గిరీష్నాయర్కు అందజేశారు. అనంతరం మేకం రాజు దంపతులను ఆలయ నిర్వాహకులు పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా మేకం రాజు మాట్లాడుతూ అయ్యప్పస్వామి ఆలయ పునఃనిర్మాణంలో తనకు అవకాశం దక్కడం అధృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేకం రాజు కుటుంబీకులు, స్థానిక నాయకులు, ఆలయ నిర్వాహకులు మేకం గ్రానీతిక్, సాయికుమార్, నరేష్, గోపాల్ యాదవ్, కుర్వ యాదయ్య, బంటారం సుదర్శన్ గౌడ్ తదితరులు ఉన్నారు.

# గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

● అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలి
● బీటీ రోడ్డు పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి



సీసీ రోడ్డును ప్రారంభిస్తున్న దృశ్యం

పూడూరు మేజర్ న్యూస్ (జూన్ 24)ః గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి అన్నారు సోమవారం మండల పరిధిలోని చింతలపల్లి, గోంగూపల్లి తండా,మైసమ్మ గడ్డ తండాలలో స్థానిక నాయకులతో కలిసి బీటీ రోడ్డు పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని అన్నారు. అంచలంచెలుగా గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని అన్నారు. సిసి రోడ్లు, అండర్గ్రంట్ డ్రైనేజ్ పనులతో పాటు గ్రామాలలో నెలకొన్న ఏ సమస్య ఉన్న తమ దృష్టికి తేవాలని అన్నారు గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు గ్రామ అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సురేందర్, సొసైటీ చైర్మన్ సతీష్ రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షులు రఘునాథ్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శిలు శ్రీనివాస్ రెడ్డి, అజీమ్ పటేల్, మాజీ సర్పంచ్ రాజ వర్ధన్ రెడ్డి, వెంకటేష్ గుప్తా వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కర్ పో ఆప్షన్ సభ్యులు ఆయుబ్ ఖాన్, మాజీ ఎంపీటీసీ నర్సింలు, సీనియర్ నాయకులు శ్రీనివాస్ గుప్తా, భూపతిరెడ్డి, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి

● నోట్ బుక్కులు పెన్నులు పంపిణీ
● యూత్ కాంగ్రెస్ నాయకులు యాదగిరి గౌడ్





పూడూరు మేజర్ న్యూస్ (జూన్ 24)ః విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని కాంగ్రెస్ పార్టీ మండల యువజన సంఘం నాయకులు యాదగిరి గౌడ్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని చన్గోముల్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థిని-విద్యార్థులకు తన సొంత నిధులతో నోట్ బుక్కులు పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు పేద మధ్య తరగతి కుటుంబాల పిల్లలు మాత్రమే ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్నారని వారికి అన్ని రకాల మౌలిక వనరులు కల్పించాలన్నారు పాఠశాల అభివృద్ధికి అన్ని వేళలు సహకరిస్తామని అన్నారు విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ లింగప్ప, పరిగి యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నవీన్ కుమార్, నాయకులు అంజత్ ఖాన్ వెంకటయ్య, మల్లేష్ అర్జున్, రాజు, నర్సింలు, రమేష్, పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు సోనీ భాయ్, ఉపాధ్యాయులు అరిఫ్ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేసిన నాయకులు



సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న దృశ్యం



యాలాల మేజర్ న్యూస్ (జూన్ 24)ః మండల కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రూ. 2 లక్షల రుణమాఫీ చేస్తామని క్యాబినెట్ తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సిరెడ్డి అన్నారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల సమర్పించి రైతు రుణమాఫీ పై కీలక నిర్ణయం తీసుకున్న రైతు పక్షపాతి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పిఎసిఎస్ చైర్మన్ సురేందర్ రెడ్డి,జిల్లా కో ఆప్షన్ సంఘం అధ్యక్షులు అక్బర్ బాబా, మాజీ జెడ్పిటిసి సిద్రాల శ్రీనివాస్, మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు పేరి రాజేందర్ రెడ్డితో కలిసి పాలాభిషేకాన్ని నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ.... ఎలక్షన్ మేనిఫెస్టోలో ప్రకటించిన వరంగల్ డిక్లరేషన్లో రైతులకు రూ .2 లక్షల రుణమాఫీ చేస్తానని ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రకటించారని, ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డి అమలు చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ మాట ఇచ్చిందంటే కచ్చితంగా అమలు చేస్తుందన్నారు. క్యాబినెట్ నిర్ణయంపై హర్ష వ్యక్తం చేసిన కాంగ్రెస్ నాయకులు రైతులు గత బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో రూ. 28 వేల కోట్లు రుణమాఫీ చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం ఏకకాలంలో రూ. 31 వేల కోట్లు రుణమాఫీ చేస్తున్న ఘనత సీఎం రేవంత్ రెడ్డికి దక్కుతుందన్నారు,తమ ప్రభుత్వం రైతుల సంక్షేమ ప్రభుత్వమని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపునకు ప్రతి ఒక్క రైతు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గురురాజ్ జోషి,మాజీ సర్పంచులు ఎంపీటీసీలు, ముఖ్య కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు

● ఎస్ఐ విఠల్ రెడ్డి



పట్టుబడ్డ ఇసుక ట్రాక్టర్లు

యాలాల మేజర్ న్యూస్ ( జూన్ 24)ః మండలం పరిధిలోని కాగ్నానది ఎలాంటి అనుమతులు లేకున్నా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ఐదు టాక్టర్లను పోలీసులు సిబ్బంది పట్టుకున్నారు. యాలాల ఎస్ఐ విఠల్ రెడ్డి పిలిపిన వివరాల ప్రకారం ఐదు ఇసుక ట్రాక్టర్లును స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్కు తరలించారు పట్టుబడ్డ ట్రాక్టర్లను యాలాల తహసిల్దార్ కార్యాలయంలో అప్పగించగా మళ్లీ పట్టుపడితే రెండు లక్షలు జరిమానా విధించడం జరుగుతుందని ఎస్ఐ విఠల్ రెడ్డి తెలిపారు. అనుమతులు లేకుండా ఇసుకను అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు ఉంటాయని ఎస్ఐ విఠల్ రెడ్డి హెచ్చరించారు.

## అన్నోజిగూడలో ఘనంగా బొడ్రాయి పండుగ



**బొడ్రాయి పూజలలో పాల్గొన్న చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి, తదితరులు.**

ఘట్కేసర్ రూరల్, మేజర్న్యూస్(జూన్ 24) : పోచారం మున్సిపాలిటీ పరిధి అన్నోజిగూడలో బైండ్ల పూజారుల మంత్రోచ్చరణలు, బలిగంప ఊరేగింపు, చంద్రపటం, నాభి శిల జలాభిషేకం తదితర పూజా కార్యక్రమాలు సోమవారం మున్సిపాలిటీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ చింతల రాజశేఖర్, సింగిరెడ్డి సాయిరెడ్డి, బాలగోని వెంకటేష్ గౌడ్, పోచమ్మ ఆలయ కమిటీ చైర్మన్ కె.ఎం.రెడ్డి, ఉపాధ్యక్షుడు పోలగోని వెంకట స్వామి గౌడ్, డైరెక్టర్లు నానావత్ జితేందర్ నాయక్, రాధారం యాదగిరి, దర్గబోయిన శ్రీనివాస్, దర్శన్ గౌడ్, నాయకులు కొంతం శంకర్ రెడ్డి, బాలగోని శంకర్ గౌడ్, బోయపల్లి సత్తిరెడ్డి, నల్లవెల్లి రమేష్, నల్లవెల్లి శేఖర్, సగ్గు శివకుమార్, శ్రీకాంత్ రెడ్డి, నానావత్ భిక్కునాథ్ నాయక్, కాసుల దానయ్య, బోయపల్లి రాజేశ్వర్ రెడ్డి, చిన్న శంకర్ గౌడ్, పెంటయ్య, సహదేవ్, వెంకటేష్, ధన్ సింగ్ నాయక్, భాస్కర్ గౌడ్, మురళి, శ్రీధర్ గౌడ్, మల్లేష్, మహేష్, గణేష్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## రైతుకు భరోసా కాంగ్రెస్ ప్రభుత్వం

● మండల పార్టీ అధ్యక్షుడు నర్సింగ్ నాయక్



**సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న రైతులు, నాయకులు**

కోటపల్లి మేజర్ న్యూస్ జూన్ 24: రైతుకు భరోసానిచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని కోటిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సింగ్ నాయక్ అన్నారు. సోమవారం రైతు రుణమాఫీ ప్రకటనపై సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గడిచిన ఎన్నికల్లో ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేస్తా అన్న సీఎం రేవంత్ రెడ్డి నేడు ప్రకటన చేసి మాట నిలుపుకున్నరన్నారు. అలాగే ఎన్నికలలో ఇచ్చిన హామీలన్నీ దపాల వారీగా అమలు చేస్తామని అన్నారు. రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో... మార్కెట్ కమిటీ చైర్మన్ అంజయ్య, కోటపల్లి మండల మాజీ ఉప సర్పంచ్ సంగయ్య స్వామి, మత్స్యశాఖ మాజీ అధ్యక్షులు నక్కల బండయ్య, ఎంపీటీసీ నరసింహారెడ్డి, డైరెక్టర్లు శ్రీనివాస్ ముదిరాజ్, నాయకులు కృష్ణ, రామ్ రెడ్డి, రామా నాయక్, రమేష్ రాథోడ్, మల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## హత్యాయత్నం కేసులో ఉన్న వ్యక్తి అరెస్ట్, రిమాండ్

● తాండూరు టౌన్ పోలీసుల వెల్లడి



తాండూరు మేజర్ న్యూస్ (జూన్ 24)ః తాండూరు పట్టణానికి చెందిన కుర్వ మహేష్ ను సోమవారం నాడు అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు తాండూరు టౌన్ పోలీసులు తెలిపారు.రెండు రోజుల క్రితం దేవరాజ్ అనే వ్యక్తి పై హత్యాయత్నం చేయడంతో ఆ వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. పరారు లో ఉన్న నిందితున్ని పట్టుకొని మేజిస్టేట్ ముందు హాజరు పరచగా,మేజిస్టేట్ ఆదేశాల మేరకు జ్యూడిషల్ రిమాండ్ కు తరలించినట్లు తాండూరు టౌన్ ఎస్.ఐ కాశినాథ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# మోడల్ స్కూల్లో వ్యక్తిత్వ వికాసంపై అవగాహనా కార్యక్రమం



మహేశ్వరం,మేజర్‌న్యూస్(జూన్ 24): ఇన్స్పైర్ అండ్ ఇగ్నైయిట్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో కెవల్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి సౌజన్యంతో ఆర్థిక సహకారంతో మోడల్ స్కూల్లో 9వ తరగతి నుండి ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న సుమారు 400 మంది విద్యార్థులకు అవగాహన సదస్సును నిర్వహించారు. విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసం,శాస్త్రీయ పరమైన ఆలోచన,కమ్యూనికేషన్స్ స్కిల్స్,దేశభక్తి,పెద్దలను, తల్లితండ్రులను ఉపాధ్యాయులను గౌరవించడం లాంటి నైతిక విలువలను బోధించి అదేవిధంగా విద్యార్థుల్లో వున్న ఆత్మన్యూనత భావాన్ని పోగొట్టే విధంగా చక్కని సందేశాన్నిచ్చారు. ఈ కార్యక్రమాన్ని ఆద్యంతం పిల్లలను ఉత్తేజపరుస్తూ వారికి అర్థం అయ్యేరీతిలో ఉపన్యాసాలు ఇచ్చిన మోటివేషన్ ప్రిన్సిపాల్,ఉపాధ్యాయులు సత్కరించి సన్మానించారు. ఇంచార్జీ ఎంపీపీ సునితాఆంధ్యానాయక్, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ధనుంజయ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల కోసం ఇంత చక్కటి కార్యక్రమాలను మహేశ్వరం నియోజకవర్గం వ్యాప్తంగా రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించాలనే ఆలోచనతో పాటు ఆర్థిక సహాయం చేస్తున్న కేఎల్ఆర్‌ని అందరూ ఆదర్శంగా తీసుకోవాలని ప్రిన్సిపల్ వారి సేవలను కొనియాడారు. విద్యార్థులు వ్యక్తిగతంగా అభివృద్ధి చెందడంతో పాటు శాస్త్రీయమైన ఆలోచన ధోరణి కలిగి వుంటేనే ప్రస్తుతం సమాజంలో ఉద్యోగాలు,హోదా మంచి గుర్తింపు వస్తుందని వీటిని పెంచుకునే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఈ పోటీ సమాజంలో క్రమశిక్షణ,జ్ఞానం కమ్యూనికేషన్ స్కిల్స్ ఉంటేనే మనం అభివృద్ధి చెందగలం కాబట్టి విద్యార్థులందరూ తప్పకుండా తల్లిదండ్రులు గురువులు చెప్పినటువంటి విషయాలను నేర్చుకుంటూ ఉన్నత మైనటువంటి చదువులు చదివి తల్లిదండ్రులకు, గురువులకు పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో రంజిత్ , సుధాకర్ శ్రీరామ్ విద్యార్థులు ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అండర్‌పాస్ వద్ద ఫ్లై ఓవర్‌తోనే సమస్యలకు పరిష్కారం

- ప్రమాదాలు, వాహనదారుల ఇబ్బందులు తీర్చేందుకు ఫ్లైఓవర్ ను నిర్మించాలి
- నేషనల్ హైవే అథారిటీస్ జనరల్ మేనేజర్ కం ప్రాజెక్ట్ డైరెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన ఎమ్మెల్యే





కొత్తూర్, మేజర్‌న్యూస్ (జూన్ 24): కొత్తూరు అండర్‌పాస్ బ్రిడ్జీ వద్ద వాహనదారులు, ప్రజల ఇబ్బందులను పరిష్కరించేందుకు వెంటనే అండర్‌పాస్ వద్ద ఫ్లైవర్‌ను నిర్మించాలని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కోరారు. ఈ మేరకు అండర్‌పాస్ బ్రిడ్జీ ఎదుట చిన్నపాటి వర్షానికే జలమయమవుతున్న రహదారిపై రాకపోకలకు ఎదురవుతున్న ఇబ్బందులు, వాటి పరిష్కారానికి తగిన చర్యలు చేపట్టాలని కోరుతూ సోమవారం నేషనల్ హైవేస్ అథారిటీ జనరల్ మేనేజర్, ప్రాజెక్ట్ డైరెక్టర్ నాగేశ్వరరావును కలిసి విన్నవించినట్లు ఎమ్మెల్యే వివరించారు. ఈ మేరకు హైదరాబాదు కార్యాలయంలో జిఎం అండ్ పిడి ని కలిసి కొత్తూరు అండర్‌పాస్ సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరినట్లు చెప్పారు. అదేవిధంగా కొత్తూరు హైవేపై ఐటీసీ నుండి దర్గా వై జంక్షన్ వరకు ఒకే పెద్ద ఫ్లైఓవర్‌ను ఏర్పాటు చేయాలని విన్నవించినట్లు తెలిపారు. నేషనల్ హైవేతోపాటు సర్వీస్ రోడ్లను కూడా అభివృద్ధి చేస్తే ప్రజా ఇబ్బందులు తొలుగుతాయని ఆయన నేషనల్ హైవే అథారిటీస్ అధికారులకు వివరించినట్లు కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వెంట కొత్తూరు మండల కాంగ్రెస్ నాయకులు జండగూడెం సుదర్శన్ గౌడ్, వీరమోని దేవేందర్ ముదిరాజ్ తదితరులు ఉన్నట్లు చెప్పారు.

# రైతు రుణమాఫీ ప్రకటన పట్ల సి.ఎం చిత్రపటానికి పాలాభిషేకం



కడ్తాల్, మేజర్‌న్యూస్ (జూన్ 24): ఏకకాలంలో 2లక్షల రూపాయల లోపు రైతు రుణాలను కాంగ్రెస్ ప్రభుత్వం మాఫీచేస్తుందని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ప్రకటించిన నేపథ్యంలో సోమవారం కడ్తాల్ మండల కేంద్రంలో టిపిసిసి సభ్యులు ఆయిల్ల శ్రీనివాస్‌గౌడ్, డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ్మాముదిరాజ్‌ల ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా స్థానిక పాలశీతలీకరణ కేంద్రం ఎదుట, జాతీయ రహదారి పక్కన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటాన్ని ఉంచి కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి క్షీరాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బీక్యానాయక్, బిచ్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మీర్పేట్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా కే. నాగరాజు



బాలాపూర్ మేజర్ న్యూస్( జూన్ 24 ): మీర్పేట్ పోలీస్ స్టేషన్లో నూతన సీఐ గా కే. నాగరాజు పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ మేరకు రాచకొండ కమిషనరేట్ ఒక ఉత్తరువు జారీ చేసి ఇప్పటిదాకా మీర్పేట్ ఎస్ హెచ్ ఓ గా విధులు నిర్వహించిన కాశీ విశ్వనాథ్ స్థానంలో యాదాద్రి భువనగిరి జిల్లా ట్రాఫిక్ విభాగంలో పనిచేస్తున్న నాగ రాజును నియమించారు. సిఐ నాగరాజు మాట్లాడుతూ... మీర్పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని, అసాంఘిక కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి పెడతానని తెలిపారు. కాశీ విశ్వనాథ్ కు ఎక్కడ పోస్టింగ్ ఇవ్వలేదు

# సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగరాజుకు శుభాకాంక్షలు తెలిపిన కార్పొరేటర్ బిక్షపతి చారి



బాలాపూర్ మేజర్ న్యూస్( జూన్ 24): మీర్పేట్ పోలీస్ స్టేషన్ కి నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్ గాకే. నాగరాజు పదవీ బాధ్యతలు చేపట్టగా ఆయనకు ఘనస్వాగతం పలికి పూల బొకేతో శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 27వ డివిజన్ కార్పొరేటర్ పసునూరి బిక్షపతి చారి తో పాటు పలువురు కార్యకర్తలు కలిసి నూతనంగా మీర్పేట్ సిఐగా బాధ్యతలు స్వీకరించిన కే నాగరాజును సత్కరించారు. ఈ సందర్భంగా బిక్షపతి చారి మాట్లాడుతూ...శాంతిభద్రతల పరిస్థితులలో సిఐ తన వంతు కృషి చేయాలని అందుకు ప్రజాప్రతినిధులుగా తమ మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వెంకటేశ్వర్లు, మోహన్, సురేష్, ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

# బీజేఎంసీ 18 వ వార్డులో సమస్యల పరిష్కారానికి కృషి

## కార్పొరేటర్ గోకరి శ్రీలత సురేష్‌గౌడ్



గండిపేట్, మేజర్‌న్యూస్ (జూన్ 24) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి లోని 18 వ వార్డులో నెలకొన్న సమస్యల పరిష్కా రానికి దశల వారిగా పరిష్కారం చూపు తామని కార్పొరేటర్ గోకరి శ్రీలత సురేష్‌గౌడ్ అన్నారు. సోమవారం కార్పొరేషన్ పరిధిలోని 18 వ డివిజన్ ఆనంద్‌నగర్ కాలనీ, ఫార్చ్యూన్ మెడోస్ కాలనీలో జరుగుతున్న అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులను కార్పొరేటర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. ప్రజలకు నిరంతరం అం దుబాటులో ఉండి సమస్యలను పరిస్కరిస్తున్నట్లు వెల్లడించారు. చే పడుతున్న పనుల్లో నాణ్యత ప్రమాణాలకు పెద్ద పీఠ వేస్తున్నామన్నారు. ప్రజలకు నాణ్యమైన అభివృద్ధిని అందించడమే తమ లక్ష్యమన్నారు. అధికారులందరినీ సమన్వయం చేసుకొని పనులను త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ టీచర్లకు ప్రీ స్కూల్‌పై అవగాహన



చేవెళ్ల,మేజర్‌న్యూస్(జూన్ 24) :అంగన్‌వాడీ పిల్లల ఆలోచనలు, మేథోశక్తిని పెంచేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని ఐసీడీఎస్ సీడీపీవో శోభరాణి అన్నారు. ఐసీడీఎస్ చేవెళ్ల ప్రాజెక్ట్ 10సెక్టార్లలోని 35మంది అంగన్‌వాడీ టీచర్లకు సోమవారం చేవెళ్ల బాలుర పాఠశాలలో రివైజ్డ్ ప్రీ స్కూల్ కర్రికులంపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ....ప్రీ స్కూల్ ఉద్దేశ్యం పిల్లల అభివృద్ధి, పెరుగుదల సమగ్ర అభివృద్ధి కార్యక్రమాలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో నాలుగేళ్ల చిన్నారులు ఉంటారని, మెదడు ఎదుగుదల ఉన్నందున ఆటలు, పాటల రూపంలో అక్షరాలను గుర్తించడం జరుగుతుందన్నారు. అంగన్‌వాడీ టీచర్లకు శిక్షణలో నేర్పిన అంశాలను పిల్లలపై శ్రద్ధ చూపాలని సూచించారు. పిల్లలకు అర్థమయ్యే రీతిలో పాఠాలు బోధించాలని సూచించారు. ఈకార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్ శ్రీలక్ష్మి, సునీత, రవిత, నాగమాణి, రమాదేవి, శకుంతల, సృజన, అనురాధ, పారిజాత, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు ఉన్నారు.

# అవిశ్వాసం తీర్మానంపై కలెక్టర్‌కు వినతి

★మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి పై అవిశ్వాసానికి తీర్మానం



బాలాపూర్ మేజర్ న్యూస్( జూన్ 24): మీర్పేట్ డిప్యూటీ మేయర్ పై అవిశ్వాస తీర్మానానికి కార్పొరేషన్ కార్పొరేటర్లు సుమారు 15 మంది తో కలిసే రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక్ కు వినతి పత్రాన్ని సమర్పించారు.మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి పై అవిశ్వాసం తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ సుమారు 15 మంది కార్పొరేటర్లు సోమవారం నాడు జిల్లా కలెక్టర్ శశాంక్ కి వినతి పత్రం అందజేశారు. తెలంగాణ మున్సిపల్ చట్టం 2019 సెక్షన్ 37 ప్రకారం నోటీసు అందజేస్తున్నట్లు వారు తెలిపారు. కార్పొరేషన్ లో మొత్తం సభ్యుల సంఖ్య 46 కాగా ఎక్స్ అఫీషియో సభ్యులు ఎవరూ లేరు ఈ అవిశ్వాస తీర్మానంపై కోరం 31 వారు సంతకం చేశారని తెలిపారు. వారిలో నీలా రవి నాయక్, మద్ది సబితా రాజశేఖర్ రెడ్డి, వేముల నరసింహ, ఇంద్రావత్ రవి నాయక్,జిల్లెల అరుణ ప్రభాకర్ రెడ్డి,మోడల్ బాలకృష్ణ,విజయలక్ష్మి రాజు, కరుణానిధి, మన్నెమ్మ, అక్కి మాధవి ఈశ్వర్ గౌడ్,గజ్జల రామచందర్, బైగళ్ళ బాలమణి,గౌరీ శంకర్, ఎడ్ల మల్లేష్, తీగల జ్యోతి సాయినాథ్ లతో పాటు పలువురు ఉన్నారని పేర్కొన్నారు. ఈ నోటీసుపై రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటారు వేచి చూడాల్సింది.

### ప్రభుత్వం అందిస్తున్న రుణాల ఆధారంగా
# మహిళల ఆర్థిక ఎదుగుదలకు తోడ్పాటు అందించాలి

● జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



.సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రతీక్ జైన్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(జూన్24)ః ప్రభుత్వం అందిస్తున్న రుణాల ఆధారంగా మహిళల ఆర్థిక ఎదుగుదలకు తోడ్పాటు అందించాలని జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ తెలిపారు.సోమవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో మహిళా శక్తి కార్యాచరణ ప్రణాళిక పై జిల్లా గ్రామీణాభివృద్ధి సిబ్బంది ఏపీఎం, సీసీలతో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ... 2024 25 సంవత్సరం కింద చేపట్టాల్సిన 14 రకాల పథకాలపై మహిళల్లో అవగాహన కల్పించి లబ్ధిదారులు ఎంపికపై శనివారంలోగా కసరత్తు చేపట్టాలన్నారు. 100



సమావేశంలో పాల్గొన్న అధికారులు

రోజుల ప్రణాళికలో భాగంగా 2024- 25 కు సంబంధించి 9722 యూనిట్లకు 11354 లక్షల రూపాయల రుణాలకు గ్రౌండింగ్ చేపట్టాలని తెలిపారు. 14 రకాల నాలుగు రకాల పథకాలలో భాగంగా పెరటి కోళ్ల పెంపకం, మండల స్థాయిలో క్యాంటీన్లు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, సామూహిక పప్పు ధాన్యాల సేకరణ, ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ తదితర యూనిట్ ల ఏర్పాటుకై ముందుకు వచ్చే మహిళలను ప్రోత్సహించాలని సూచించారు.ఈ సమీక్ష సమావేశంలో డి ఆర్ డి ఓ శ్రీనివాస్, లీడ్ బ్యాంకు మేనేజర్ యాదగిరి, అడిషనల్ డి ఆర్ డి ఓ సరోజ, డిపిఎంలు రామమూర్తి, శ్రీనివాస్, వీరయ్య , నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరకాస్తులను సత్వరమే పరిష్కరించాలి

● ప్రజలు ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలి

● జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జూన్ 24)ః ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన అర్జీలను సత్వరమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి సంబంధిత అధికారులను కోరారు. సోమవారం రోజున కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్, జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ తో కలసి ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి స్వీకరించారు. ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులను ఎప్పటి ఫిర్యాదులను అప్పుడే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో 121 అర్జీలు వచ్చాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## శవాన్ని వెలికి తీసి పోస్టుమార్ట్



శవాన్ని వెలికితీస్తున్న దృశ్యం

దౌల్తాబాద్ మేజర్ న్యూస్ (జూన్ 24)ః మండలంలోని బిచ్చల్ గ్రామంలో ఈనెల 12తేది అర్ధరాత్రి ఈడిగి కొరిడే అశోక్ గౌడ్ (35)ః మృతి చెందాడు. 13 తేది రోజు అంత్యక్రియలు జరిపారు. తన తమ్ముడు అశోక్ గౌడ్ మృతి పట్ల తన వదినపై అనుమానం వ్యక్తం చేస్తూ పోలీస్ స్టేషన్లో మృతుని సోదరుడు నర్సిములు గౌడ్ పిర్యాదు చేశాడు. ఈ మేరకు సోమవారం శవాన్ని కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో బయటకు వేలికి తీసి పోస్టుమార్టం చేసి నమూనాలు సేకరించారు. ఫోరెన్సిక్ రిపోర్టు ఆధారంగా చర్యలు తీసుకుంటామని ఎస్ఐ రవి గౌడ్ తెలిపారు.

## తాండూరులో ఆర్టీసీ బస్సు ఢీకొని ఒక వ్యక్తి మృతి

● ప్రమాదానికి కారణం డ్రైవర్ నిర్లక్ష్యమే



తాండూరు మేజర్ న్యూస్ (జూన్ 24)ః తాండూరు పట్టణంలో సోమవారం నాడు ఆర్టీసీ బస్సు ఢీ కొని ఒక వ్యక్తి మృతి చెందాడు. తాండూరు పట్టణ సమీపంలోని గ్రీన్ సిటీ కాలనీ లో నివాసం ఉండే వినోద్ కుమార్ అనే వ్యక్తి ప్రమాదంలో మృతి చెందారు.తాండూరు పట్టణ సమీపంలో ని ఎస్వీఆర్ ఫంక్షన్ హాల్ దగ్గర ఈ దుర్ఘటన జరిగింది. తాండూరు నుంచి లక్ష్మీనారాయణ పూర్ వైపు వెళ్తున్న బస్సు ఈ వ్యక్తిని డి కొనడంతో తీవ్ర గాయాలపాలయ్యారు. స్థానికులు వెంటనే అంబులెన్స్ కు ఫోన్ చేసి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్లు వెల్లడించారు. మృతి చెందిన వినోద్ కుమార్ కిరణ షాప్ తోపాటు పాలిషింగ్ యూనిట్లు నడుపుతున్నారు. వినోద్ మృతి చెందడంతో గ్రీన్ సిటీ కాలనీ లో విషాద ఛాయలు నెలకొన్నాయి.తాండూరు టౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.

## గ్రామ సభలో సమస్యల పరిష్కారానికి తీర్మానాలు

● గ్రామ అభివృద్ధిలో అందరూ సహకరించాలి

● తహసీల్దార్ బీ.విజయ్‌కుమార్



గ్రామ సభలో మాట్లాడుతున్న తహసీల్దార్ బీ.విజయ్‌కుమార్

కొడంగల్, మేజర్ న్యూస్ (జూన్ 24): కొడంగల్ మండలంలోని రుద్రారం గ్రామంలో కొడంగల్ తహసీల్దార్, ప్రత్యేకాధికారి బీ.విజయ్‌కుమార్ సోమవారం గ్రామ సభ నిర్వహించారు. గ్రామ అభివృద్ధికి చేపట్టాల్సిన, చేపట్టబోయే పనుల గురించి గ్రామస్థులతో చర్చించారు. గ్రామ సభలో 4 తీర్మానాలను ఆమోదించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి అందరూ సహకరించాలన్నారు. వర్షాకాలం సీజన్ కావడంతో వ్యాధులు ప్రబలే అవకాశం ఉండటంతో ప్రజలు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. అనంతరం గ్రామంలోని నర్సరీని పరిశీలించి మొక్కలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని పంచాయతీ కార్యదర్శికి సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు ఆర్.ఆనంద్‌రెడ్డి, సాయిలు, వెంకటయ్యగౌడ్, సంజీవ్, అంబయ్యగౌడ్, దామోదర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్, గ్రామస్థులు పాల్గొన్నారు.

### పోలీస్ సిబ్బందికి సంబంధించిన
# ఫైల్స్ పెండింగ్‌లో పెట్టొద్దు

● జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి

● డిపిఓ అధికారులతో సమావేశం నిర్వహించిన ఎస్పీ



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ నారాయణ రెడ్డి

వికారాబాద్ జిల్లా ప్రతినిధి ,మేజర్‌న్యూస్ (జూన్24) ఃపోలీస్ సిబ్బందికి సంబంధించిన ఫైల్స్ పెండింగ్‌లో పెట్టొద్దని జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి తెలిపారు. సోమవారం ఆయన జిల్లా పోలీస్ కార్యాలయంలోని సమావేశమందిరంలో డిపిఓ అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... పోలీస్ సిబ్బందికి సంబందించిన ఎలాంటి ఫైల్స్ పెండింగ్ లో పెట్టవద్దని,డిపిఓ అధికారులు అందరూ సమన్వయంతో కలసి పని చేయాలని తెలిపారు.పే సెక్షన్, బడ్జెక్ట్ సెక్షన్, ఎస్టాబ్లిష్ సెక్షన్ లలో ఎలాంటి ఫైల్స్ పెండింగ్‌లో పెట్టావద్దని, ఏదైనా లాంగ్ పెండింగ్ ఫైల్స్ ఉంటే అధికారుల దృష్టి కి తీసుకోని రావాలని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ యు.రవీందర్ రెడ్డి,డిసిఆర్‌బి ఇన్స్పెక్టర్ వెంకటేశం,డిపిఓ సూపరింటెండెంట్ అధికారులు, డిపిఓ సిబ్బంది, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.



### బీసీలను విస్మరిస్తే కాంగ్రెస్ ప్రభుత్వానికి
# గుణపాఠం నేర్పుతాం

● దోమ మండల బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు గోవర్ధన్ ముదిరాజ్ ● రిజర్వేషన్లు పెంచాలని అఖిలపక్షా సంఘాల డిమాండ్ ● రిజర్వేషన్లు పెంచిన తర్వాతే స్థానిక ఎన్నికల నిర్వహించాలి



దోమ, మేజర్‌న్యూస్ (జూన్ 24)ః దేశవ్యాప్తంగా సమగ్ర కుల గణన చేపట్టిన జనాభా దామాషా ప్రకారం బీసీ రిజర్వేషన్లు పెంచుతామని కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ అనేక సందర్భంగా హామీ ఇచ్చినప్పటికీ తెలంగాణ లో కాంగ్రెస్ పాలకుల ముందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని తెలుపుతున్నారు. బీసీ సంఘాల నేతల అపేక్షించారు.ఎన్నికల కోడ్ ముయంగా నే స్వతంత్ర కమిషనర్ ఏర్పాటు చేసి సమగ్రతను చేస్తామని చెప్పి ప్రభుత్వం ఇప్పుడు మౌనంగా ఉండటంలో కారణాలు ఏమిటి అని ప్రశ్నిస్తున్నారు. సమగ్ర కులగననకు ఏర్పాటు స్థానిక సంస్థలు బిసి రిజర్వేషన్లు పెంపు అనే అంశంపై మీద మదన సదస్సు జరిగింది బీసీ సంక్షేమ సంఘం దోమ మండల్ అధ్యక్షుడు గోవర్ధన్ ముదిరాజ్ మాట్లాడుతూ జనాభా దామాషా ప్రకారం బీసీ రిజర్వేషన్లు కల్పిస్తామని రాహుల్ గాంధీ హామీ ఇచ్చినం అందుకే తెలగాణ లో బీసీలు కాంగ్రెస్ అండగా నిలబడుతున్నారు వెంటనే తరహాలుగా సమగ్ర కులగన చేపట్టాలని బీసీ రిజర్వేషన్లు పెంచిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలకు నిర్వహించాలని డిమాండ్ చేశారు. లేని పక్షాల కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్తామన్నారు.

## పరుగు పందెంలో శివకుమార్‌కు బంగారు పథకం




బహుమతులు అందజేస్తున్న దృశ్యం

దౌల్తాబాద్ మేజర్ న్యూస్ (జూన్ 24)ః మండలంలోని యాంకి గ్రామానికి చెందిన సున్నపు శివ కుమార్ తండ్రి పందరి- వెంకటమ్మ దంపతుల కుమారుడు ప్రపంచ స్థాయిలో నేపాల్ లో నిర్వహించిన జూన్ 20 నుండి 24 వరకు జరిగిన పరుగు పందెం లో గ్రామానికి చెందిన శివ కుమార్ ఇతర దేశాల నుండి వచ్చిన యువకులతో పోటీ 19 వయస్సు గ్రూపులో 100 మీటర్ల పరుగు పందెంలో పాల్గొని మొదటి స్థానంలో నిలిచాడు. అందుకు గాను అతనికి బంగారు పథకం లభించింది. ఈ విషయం తెలుసుకున్న గ్రామస్తులు మిత్రులు ఆనందం వ్యక్తం చేశారు.

# పాఠశాలల్లో మౌలిక వసతులను కల్పించాలి

● ప్రతి శుక్రవారం పాఠశాలలపై సమీక్షా నిర్వహిస్తా,అధికారులు సమాచారంతో సిద్దంగా ఉండాలి
● జిల్లాలో ఉత్తీర్ణత శాతం పెంచేందుకు కృషి చేయాలి
● జూమ్ మీటింగ్‌లో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



జూమ్ మీటింగ్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రతీక్ జైన్.

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(జూన్24)ఃపాఠశాలల్లో విద్యార్థులకు కావలసిన మౌలిక వసతులను కల్పించాలని జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ తెలిపారు.సోమవారం అమ్మ ఆదర్శ పాఠశాలలపై మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, ప్రధానోపాధ్యాయులు, ఎంఈఓలు, ఇంజనీరింగ్ అధికారులతో ఆయన జూమ్ ద్వారా సమిక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆ పాఠశాలలో చేపట్టిన పనులన్ని నాణ్యతతో కూడుకొని ఉండాలన్నారు. ప్రత్యేక ప్రాధాన్యతగా ప్రతి పాఠశాలలో విద్యార్థులకు అనుగుణంగా 20 మంది విద్యార్థులకు ఒక టాయిలెట్ చొప్పున ఏర్పాట్లు చేపట్టాలని తెలిపారు. టాయిలెట్లకు నిరంతరం నీరు అందేలా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన తెలిపారు. పాఠశాలల వివరాలను బ్లాక్ వారిగా, తరగతి వారిగా నంబర్లతో కూడుకున్న ఫోటోలను సమర్పించాలని తెలిపారు. ప్రతి పాఠశాలలో అవసరమైన మౌలిక వసతులైన త్రాగు నీరు, ట్యూబ్ లైట్స్ , ఫ్యాన్లు కచ్చితంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వర్షాలు కురిసే క్రమంలో పాఠశాల భవనాల పైన నీరు నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ చెత్తా చెదారాన్ని తొలగించేందుకు వీలుగా నిచ్చెనలు కొనుగోలుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో పాఠశాలను సందర్శించి పాఠశాలల తీరుతెన్నులను గమనించి కావలసిన పనులను చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాలల్లో చేపట్టిన పనులను పర్యవేక్షించేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేస్తామని తెలిపారు.పిల్లల కోసం పని చేస్తున్న క్రమంలో మనకు వచ్చిన మంచి అవకాశాన్ని గర్వమైన అనుభూతిని పొందాలని అధికారులకు ఆయన సూచించారు. ప్రతి శుక్రవారం పాఠశాలపై సమీక్ష నిర్వహిస్తానని, అధికారులు పాఠశాలల పూర్తి సమాచారంతో సంసిద్ధంగా ఉండాలని తెలిపారు. ఈ విద్యా సంవత్సరం పదవ తరగతి విద్యార్థులు ఆంగ్లమాధ్యంలో పరీక్షలు రాయనున్నట్లు దీనికి అనుగుణంగా ఉపాధ్యాయులు శ్రద్ధ వహించి విద్యార్థులకు ప్రత్యేక తర్ఫీదునిస్తూ జిల్లాలో ఉత్తీర్ణత శాతాన్ని పెంచేందుకు కృషి చేయాలని తెలిపారు.ఈ సమిక్ష సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, డి ఆర్ డి ఓ శ్రీనివాస్, జిల్లా విద్యాశాఖ అధికారి రేణుకాదేవి, ప్రత్యేక అధికారులు ఆర్ అండ్ బి ఆర్ అండ్ బి ఇఇ లాల్ సింగ్, పంచాయతీరాజ్ ఉమేష్, మండల ప్రత్యేక అధికారులు రామ్ రెడ్డి, దీపా రెడ్డి, మల్లేశం, బాబు మోజెస్, జ్ఞానేశ్వర్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



జూమ్ మీటింగ్‌లో పాల్గొన్న అధికారులు.

# అందుబాటులో లేని డాక్టర్‌పై ఆగ్రహం

● ఆసుపత్రిలో శుభ్రతలేదు.
● సరైన వైద్యం అందడంలేదు.



పట్లూర్ పిహెచ్‌సిని అకస్మికంగా తనిఖి చేసిన స్పీకర్

మర్పల్లి మేజర్‌న్యూస్ (జూన్24)కోట్లాది రూపాయలు వెచ్చించి పేదలకు వైద్యం అందించాలనీ ప్రభూత్వ ఆసుపత్రులను నిర్మిస్తే వైద్యసిబ్బంది సరైనా సమయ పాలన పాటించక రోగులకు సైరైన వైద్యం అందడం లేదనీ తెలంగాణా అసెంబ్లీ స్పీకర్ జి.ప్రసాద్‌కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు.మర్పల్లి మండలంలోని పట్లూర్ ప్రాథమిక ఆరోగ్య కేంధ్రాని స్పీకర్ ప్రసాద్‌కుమార్ సోమవారం నాడు అకస్మికంగా తనిఖి చేశారు.తనిఖి చేయగా డాక్టర్ అందుబాటులో లేదు,ఆరోగ్య కేంద్రం అపరి శుభ్రంగా ఉండడంతో సిబ్బంది పై అసహనం వ్యక్తం చేశారు. ప్ర్తాథమిక ఆరోగ్య కేంధ్రం 12 గ్రామాల ప్రజలకు సౌకర్యంగా ఉంటుందనీ పట్లూర్ ఏర్పాటు చేస్తే సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవరించడంతో పేద ప్రజలు వైద్య కోసం సంగారెడ్డి జిల్లాలోని సదాశివపేట్,జహిరాబాద్,సంగారెడ్డిలలోని ప్రావేట్ ఆసుపత్రులకు వెళ్తూ అటు,ప్రాణాలు,ఇటు డబ్బులు పోగొట్టుకంటున్నారనీ స్పీకర్ ఆగ్రహించాడు.సరి చేసుకోవాలనీ లేకుంటే కఠినచర్యలు తప్పవనీ ఆయన హెచ్చరించారు,ఆయన వెంట నాయకులు ఎంపిటీసి-2 స్వప్నసురేశ్, టి.సురేశ్,సీనియర్‌నాయకులు జి.రాములుయాదవ్,తదితరులు పాల్గోన్నారు. అందుబాటులో రాణిసీస్టర్ ఉండండం కొంత ఊరట పడింది.

# రైతులకు రుణమాఫీ ప్రకటించడంతో హర్షం వ్యకం



రైతుల రుణమాఫీ ప్రకటించడంతో హర్షవ్యక్తంచేసి మిఠాయిలు పంచుతున్న కాంగ్రె స్ నాయకులు

మహేశ్వరం,మేజర్‌న్యూస్(జూన్ 24): రైతు 31 వేల కోట్ల రూపాయల రుణమాఫీ నిర్ణయం చరిత్రలో మొదటిసారి సంచలమైన నిర్ణయాలు తీసుకోవడంలో కాంగ్రెస్ పార్టీ ముందు వరుసలో ఉంటుంది కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రెండు లక్షల వరకు రైతులు బ్యాంకు రుణాలను మాఫీ చేయాలని క్యాబినెట్ ఆమోదం పొందినందువల్ల మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ మండలం నాయకులు కలిసి మిఠాయిలు పంచుతూ హర్షం వ్యక్తం చేశారు యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజు గొల్లూరి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రైతు పక్షపాతి ఇచ్చిన మాట కోసం ఎంతవరకైనా తెగించే పార్టీ కాంగ్రెస్ అని నిరూపనయింది రైతులకే కాకుండా ప్రతి ఒక్కరికి ఉపయోగపడే పథకాలను గృహజ్యోతి 500 కు సిలిండర్ ఉచిత బస్సు సౌకర్యం మొదలైన ఎన్నో పథకాలకు శ్రీకారం చుడుతున్నటువంటి మా ప్రభుత్వానికి మరోమారు రేవంత్‌కి యూత్ కాంగ్రెస్ తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి ఇంచార్జీ ఎంపిపి సునితాఆంధ్య నాయక్, సీనియర్ నాయకులు రఘుమా రెడ్డి,ఈశ్వర్, అల్లె కుమార్, శ్రీశైలంయనియాదయ్య మంత్రి బాలరాజు, రాజు నరసింహ మోహన్ శ్రీకాంత్ శశికాంత్ నాయక్ అన్వర్ అనిల్ మరియు సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శిథిలావస్థలో షాదీఖానా.. నిరుపేద ముస్లింలకు ఇబ్బందులు

●షాదీఖానా నిర్మాణానికి నిధులు కేటాయించాలి
●ఎంఐఎం ఆధ్వర్యంలో కడా ప్రత్యేకాధికారికి వినతి



కొడంగల్, మేజర్ న్యూస్ (జూన్ 24): కొడంగల్ మున్సిపాలిటీలోని తాండూర్ రోడ్డులో గల షాదీఖానా (ఉర్దూ ఘర్) శిథిలావస్థలో ఉన్నా పట్టించుకునే వారే కరువయ్యారని ఎంఐఎం కొడంగల్ నియోజకవర్గ అధ్యక్షుడు ఎస్బీ.గుల్షన్ అన్నారు. సోమవారం పార్టీ నాయకులతో కలిసి నూతన షాదీఖానా నిర్మాణానికి రూ.3 కోట్లు ప్రభుత్వం మంజూర్ చేయాలని కోరుతూ కొడంగల్ ఏరియా డెవలప్ మెంట్ ఆథారిటీ ప్రత్యేకాధికారి కె.వెంకటరెడ్డికి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 12 సంవత్సరాలుగా షాదీఖానా శిథిలావస్థలో ఉండటంతో ఫంక్షన్ హాళ్లలో పెళ్లిలు చేసే స్థోమత లేని నిరుపేద ముస్లింలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. ఎన్నికల సమయంలో మాత్రమే రాజకీయ నాయకులు ఓట్ల కోసం ముస్లింల పట్ల ప్రేమ చూపించడం తప్ప చేసిందేమి లేదని ఆరోపించారు. ఇప్పటికైనా షాదీఖానా నిర్మాణం కోసం రూ.3 కోట్లు మంజూర్ చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లాలని వారు వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎం నాయకులు ఎండీ.సర్తాజ్ హుసేన్, షేక్ రుమాన్, సయ్యద్‌ముస్తఫా, ఎండీ.పాష, ఎండీ.ఆరీఫ్, ఎండీ.ఆబీద్, ఎండీ.ఖదీర్, ఎండీ.ఆమేర్ హుసేన్, ఎండీ.రాషద్ ఖాన్, ఎండీ.రవూఫ్, రమేశ్‌నాయక్, సయ్యద్ అర్షద్ అలీ ఖాద్రి తదితరులు పాల్గొన్నారు.

# బీజేఎంసీ బడ్జెట్ రూ.51.11 కోట్లకు ఆమోదం





గండిపేట్, మేజర్‌న్యూస్ (జూన్ 24) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో అభివృద్ధే కౌన్సిల్ ముఖ్య ఉద్దేశ్యమని కార్పోరేషన్ మేయర్ లతా ప్రేమ్‌గౌడ్, డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డిలు అన్నారు. సోమవారం కార్పోరేషన్ బడ్జెట్‌పై చర్చించి ఆమోదించారు. అందులో భాగంగా కమిషనర్ సమక్షంలో ఏర్పాటు చేసిన సమావేశానికి మేయర్, డిప్యూటీ మేయర్లు పాల్గొని చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కార్పోరేషన్‌లో ప్రజల సమస్యల పరిష్కారానికి చొరవతో పని చేస్తున్నట్లు వివరించారు. అన్ని సమస్యలకు పరిష్కారం చూపే విధంగా కౌన్సిల్ సమావేశంలో చర్చించామని, ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రత్యేకంగా శ్రద్ధ చూపుతున్నట్లు వెల్లడించారు. బడ్జెట్‌లో రెండు బీటీ రోడ్లకు రూ.88 లక్షలు, 63 వీడీసీసీ రోడ్లకు రూ.1089.7 లక్షలు, 98 యూజీడీ పనులకు రూ.1790.9 లక్షలు, 24 కమ్యూనిటీ హాల్స్‌కు రూ.805 లక్షలు, నాలుగు పార్కులకు రూ.130 లక్షలు, 65 ఇతర పనులకు రూ.1207.75 లక్షలను కేటాయించి ఆమోదించుకున్నట్లు తెలిపారు. అన్ని డివిజన్లలో ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పనకు చొరవ చూపుతున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

# రాత్రి అయ్యిందంటే చాలు తాగుబోతుల వీరంగం

● ఆకుతాయలను అడ్డుకోవలసిన పోలీసులే రోడ్లమీద బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం పై మండిపడుతున్న ప్రజలు ● ఆ రోడ్డు నుండి వెళ్లాలంటేనే భయపడుతున్న ప్రజలు ● గస్తీ పెంచాలని కోరుతున్న స్థానిక ప్రజలు.

గండిపేట్, మేజర్ న్యూస్ (జూన్ 24):బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఆరె మైసమ్మ దేవాలయం నుండి పిరంచెరువు కు వెళ్లే దారిలో చీకటి పడిందంటే తాగుబోతులు రోడ్లపైనే కూర్చొని మద్యం సేవిస్తున్నారు అని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు ఈ రోడ్డు మార్గం నుండి రాత్రి సమయాల్లో మహిళలు ఒంటరిగా నడుచుకుంటూ రావాలంటే భయపడుతున్నారని పోలీసులు గస్తీ పెంచి తమను రక్షించాలని కోరుతున్నారు. శనివారం అర్ధరాత్రి ద్విచక్ర వాహనంపై పోలీస్ అని రాసిన వాహనంపై ఇద్దరు వ్యక్తిలు వచ్చి బహిరంగంగా మద్యం సేవించడం పై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారి పై చర్యలు తీసుకోవాల్సిన రక్షక భటులే ఇలా నడిరోడ్డుపై మద్యం సేవించడమేంటిదని ప్రశ్నిస్తున్నారు.



# జిల్లా జడ్జిని మర్యాదపూర్వకంగా కలిసిన కలెక్టర్ ప్రతీక్ జైన్



జిల్లా జడ్జికి మొక్క అందజేస్తున్న కలెక్టర్ ప్రతీక్ జైన్.

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్(జూన్24)ః జిల్లా ప్రధాన న్యాయ మూర్తి డాక్టర్ సున్నం శ్రీనివాస్ రెడ్డిని ఇటీవ లే జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన ప్రతిక్ జైన్ సోమవారం జిల్లా కోర్టు సముదాయంలోని తన చాంబర్‌లో మర్యాద పూర్వక ంగా కలిశారు. ఆయనతో పాటు జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ ఉన్నారు.

# దోమకు మరో ఎస్బిఐ బ్రాంచ్ ఇవ్వండి

● మాజీ సర్పంచ్ కె రాజిరెడ్డి



దోమ, మేజర్‌న్యూస్ (జూన్ 24)ః దోమ మండలం కు మరో ఎస్బిఐ బ్రాంచి ని కేటాయించి ప్రస్తుత బ్యాంక్ లో పూర్తి స్థాయి సిబ్బంది ని నియమించాలని దోమ మండల సర్పంచుల సంగం మాజీ అధ్యక్షులు కె రాజిరెడ్డి లీడ్ బ్యాంక్ రీజినల్ బ్యాంక్ అధికారులకు పత్రిక ప్రకటన ద్వారా విజ్ఞప్తి చేశారు. అరవై వేలకు పైగా జనాభా కలిగిన దోమ మండలం లో ఒకే ఒక్క జాతీయ బ్యాంక్ (ఎస్బిఐ) ఉండడం వల్ల ఖాతాదారులతో పాటు కొత్త ఖాతాల కస్టమర్లకు అనేక ఇబ్బందులు ఎదురు అవుతున్నాయని అన్నారు.మండల కేంద్రంలోని ఎస్బిఐ బ్రాంచ్ లో ముప్పై అయిదు వేలకు పైగా ఖాతాలు వుండడం తో రోజు కనిసంవెయ్యికి పైగా ఖాతాదారులు బ్రాంచి కి వివిధ పనుల మీద వస్తే ఇక్కడ అవసరమైన సిబ్బందిఅందుబాటులో లేక పోవడం తో అనేక మంది ఖాతా దారులు సేవలు సకాలంలో అందక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గతంలో లీడ్ బ్యాంక్ రీజినల్ స్థాయి బ్యాంక్ అధికారులకు సైతం అదనపు శాఖ ను మండలం లో మరొక బ్రాంచ్ ను యేర్పాటు చేయాలని కోరిన విషయాన్ని గుర్తు చేశారు అదనపు బ్రాంచ్ అవసరం కొరకు బ్రాంచ్ లో రోజు వారి లావాదేవీలను పరిశీలించి నూతన బ్రాంచ్ కోసం ప్రపోజల్ చేస్తానని చెప్పిన నేటికీ ఆ దిశగా లీడ్ బ్యాంక్ అధికారులు ఆలోచించలేనట్టు లేదని రాజిరెడ్డి తెలిపారు. ప్రతి వ్యక్తికి ప్రస్తుతం బ్యాంక్ ఖాతా తప్పని సరి పరిస్తితి ఉన్నందున బ్యాంకర్లు అదనపు శాఖల తో పాటు పూర్తి స్థాయి సిబ్బంది ని నియమించడం లో విఫలం అవుతున్నారని అన్నారు. ప్రతి లావాదేవీకి కస్టమర్లకు సేవా రుసుము ద్వారా అందిస్తున్న సేవలు పొద్దున నుండి సాయంత్రం వరకు కూడా కొందరికి ఒకే రోజు సేవలు అందడం లేదు ఈకేవైసి ఆధార్ లింక్ హోల్డ్ ఖాతాల పునరుద్ధరణ కొత్త ఖాతాల ప్రారంభం కు వారం రోజుల పాటు తిరిగిన పనులు కానీ పరిస్తితి ఉందన్నారు. రైతాంగం వ్యాపార విద్యార్థి ఉద్యోగ అన్ని ప్రభుత్వప్రైవేటు రంగ సంస్థలకు మహిళ సంఘాలకు కలిపి మండలం లో ఒకే ఎస్బిఐ బ్రాంచ్ ఉండడం వల్ల ఖాతాదారుల ఇబ్బందులు ఎవరికి చెప్పుకోవాలో తెలియని అయోమయ పరిస్థితిని లీడ్ రీజినల్ బ్యాంక్ ప్రతినిదులు గుర్తించాలని కోరారు. కనీసం ఉన్న బ్రాంచ్ లో కూడా అరకొర సిబ్బంది ఉందన్నారు ఇక్కడ డీడీ లు కూడా ఇవ్వడం లేదు సిబ్బంది కొరత ఇరవై రోజుల క్రితం ఇక్కడ పనిచేసే మేనేజర్ శ్రీనివాస్ బదిలీ పై వెళ్లగా ఇప్పటికీ ఇక్కడ మేనేజర్ లేరని ముగ్గురి సిబ్బంది తోనే ముప్పై ఐదువేల ఖాతా దారులలో రోజుకు వెయ్యి మంది ఖాతాదారుల లావాదేవీలు జరపడం సాధ్యమా అని అన్నారు.

డిజిటల్ లావాదేవీలు జరుగుతున్న బ్యాంకింగ్ వ్యవస్థలో అనేక విభాగాలు పుట్టుకొస్తున్నాయని కొత్త బ్రాంచీలు అవసరం అన్నారు ఈ సమత్సరంలో ఎస్బిఐ నాలుగు వందల కొత్త బ్రాంచీల ఏర్పాటుకు ప్రపోజల్ ఉన్నందున దోమ మండలంకు ఇంకో బ్రాంచి ఏర్పాటు చేసే విధంగా కృషి చేయాలని కోరారు.మండలం లోని దాదాపూర్ గడిసింగ పుర్ పరిగి లలో గ్రామీణ బ్యాంక్ ఉన్న కేవలం నాలుగు ఐదు గ్రామాలకు నామ మాత్రపు కొన్ని సేవలు మాత్రమే అందిస్తున్నాయి ఎస్బిఐ జనరల్ బ్రాంచి వీలు కాని పక్షంలో కనీసం మహిళా బ్యాంక్ నైన ఏర్పాటు చేసి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ద్వార నివహిస్తున బ్యాంకు గ్రేడ్ పెంచి బలోపేతానికి అవసరమైన సిబ్బంది ని ఏర్పాటు చేసి రైతాంగానికి అయిన పూర్తి స్థాయిలో రుణాలు ఇచ్చే చర్యలు తిస్కోవలని కోరారు.

# రైతు రుణ మాఫీ చారిత్రాత్మక నిర్ణయం

● ఏకకాలంలో రూ. 31 వేల కోట్లు రుణమాఫీ చేస్తున్న ఘనత సీఎం రేవంత్ రెడ్డి దక్కింది ● కలాల్ నర్సింలు గౌడ్



బషీరాబాద్ మేజర్ న్యూస్ (జూన్ 24)ః బషీరాబాద్ మండలం కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కల్లాల నర్సింలు గౌడ్, జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ అజయ్ ప్రసాద్ ఆధ్వర్యంలో రైతు రుణమాఫీ పై కీలక నిర్ణయం తీసుకున్న రైతు పక్షపాతి సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకాన్ని నిర్వహించారు. సోమవారం మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల సమర్పించి అనంతరం వారు మాట్లాడుతూ... రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రూ. 2 లక్షల రుణమాఫీ చేస్తామని క్యాబినెట్ తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమని వరంగల్ డిక్లరేషన్ లో రైతులకు రూ .2 లక్షల రుణమాఫీ చేస్తానని ఏఐసీసీ అధ్యక్షులు రాహుల్ గాంధీ ప్రకటించారని, ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డి అమలు చేస్తున్నారు అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ మాట ఇచ్చిందంటే కచ్చితంగా అమలు చేస్తుందన్నారు. క్యాబినెట్ నిర్ణయంపై మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ఆరోపణలు చేయడం సరికాదని, ప్రజలను తప్పుదో పట్టించే విధంగా ఆయన మాటలు ఉన్నాయన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో రూ. 28 వేల కోట్లు రుణమాఫీ చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం ఏకకాలంలో రూ. 31 వేల కోట్లు రుణమాఫీ చేస్తున్న ఘనత సీఎం రేవంత్ రెడ్డి,కి కాంగ్రెస్ పార్టీకి నేతృత్యంలోని రాష్ట్ర ప్రభుత్వానిదేనన్నారు.తమ ప్రభుత్వం రైతుల సంక్షేమ ప్రభుత్వమని తెలిపారు. రాబోయే రోజుల్లో అమల పథకాలు ప్రజల చెంతకు చేర్చే బాధ్యత కాంగ్రెస్ కార్యకర్తలేదని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వెంకటేష్ మహారాజ్, మాజీ అధ్యక్షులు శంకరప్ప, మాధవరెడ్డి,శంకర్ రెడ్డి, లక్ష్మణ్, యువజన అధ్యక్షులు రాజవర్ధన్ రెడ్డి, శ్రీకాంత్ గౌలి, సర్పంచులు శివ, వెంకట్ రెడ్డి, మాణిక్ రెడ్డి, గోపాల్ , బన్సీలాల్, హనుమంతు, శ్రవణ్ ముఖ్య కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛంద సంస్థ సేవలు అభినందనీయం

● పరిగి ఎంఈఓ హరిశ్చందర్

● అంకిత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు బ్యాగులు, మ్యాట్లు, చెప్పుల పంపిణీ

పరిగి రూరల్ న్యూస్ (జూన్ 24)ః ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో కిట్స్ ( బ్యాగులు, మ్యాట్లు, చెప్పులు) పంపిణీ చేయడం అభినదనియమని పరిగి మండల విధ్యాధికారి హరిశ్చందర్ అన్నారు. పరిగి మండల పరిధిలోని ఇబ్రహీంపూర్, ఇబ్రహీంపూర్ తండాలలోని ప్రాథమిక పాఠశాలలో అంకిత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గ్రీన్ సోల్ ఫౌండేషన్ సహకారంతో విద్యార్థులకు ఉచితంగా కిట్స్ (బ్యాగులు, మ్యాట్లు, చెప్పులు) పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు..... గ్రామీణ ప్రాంతాలలో పేద విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేయడం చాలా సంతోషం అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు విద్యాభివృద్ధికి తమ వంతుగా సేవా చేయడం సంతోషమన్నారు. అదే విధంగా ఇబ్రాహీం పూర్ తండాలో దేవ్ సింగ్ అనే యువకుడు తన సొంత ఖర్చులతో విద్యార్థులకు నోటు పుస్తకాలు అందించడం కూడా సేవా దృక్పథం ఆలోచన రావడం వల్ల ఇతరులు కూడా సేవా కార్యక్రమాలు చేసేలా నేర్చుకోవాలని సూచించారు. విద్యార్థులు మంచిగా చదువుకుని ఉన్నత స్థానాలకు ఎదగాలని, గ్రామానికి, పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు కిట్స్ (బ్యాగులు, మ్యట్లు, చెప్పులు) పంపిణీ చేసిన అంకిత స్వచ్ఛంద సంస్థ వారిని ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో అంకిత స్వచ్ఛంద సంస్థ జిల్లా కో ఆర్డినేటర్



ఇబ్రాహీం పూర్‌లో అంకిత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు కిట్స్ పంపిణీ చేస్తున్న ఎంఈ ఓ హరిశ్చందర్, సంస్థ ప్రతినిధులు.

ప్రకాష్ కుమార్, ప్రధానోపాధ్యాయులు, నర్సింహులు గౌడ్, మంజుల, సంస్థ ప్రతినిధి అనంత్ కుమార్, శ్రీశైలం, ఉపాధ్యాయులు శ్రీనివాస్, రమాదేవి, రాజెందర్, గ్రామస్థులు శ్రీనివాస్ రెడ్డి, నరేందర్ రెడ్డి, రవి, బాలరాజు, గోన్య నాయక్, దేవ్ సింగ్, విద్యార్థులకు పాల్గొన్నారు.

# దర్గాలో ముస్లిం సోదరుల ప్రత్యేక ప్రార్థనలు



హజరత్ నిజాముద్దీన్ షహీద్ దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తున్న ముస్లిం సోదరులు

కొడంగల్, మేజర్ న్యూస్ (జూన్ 24): కొడంగల్ పట్టణంలోని జామే మస్జీద్ దగ్గర గల హజరత్ నిజాముద్దీన్ షహీద్ రహమతుల్లా అలైహి దర్గా గంధోత్సవ కార్యక్రమంలో భాగంగా ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. గంధోత్సవంలో భాగంగా శనివారం గంధోత్సవం, ఆదివారం దీపారాధన, సోమవారం ఉదయం ఖత్మే ఖురాన్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్తార్ అహ్మద్‌సిద్దిఖి, అబ్దుల్ ఖయ్యూం, ఖాలేద్, హాఫీజ్ అబ్దుల్ రషీద్, ఎస్ఎం.గౌసన్, ఆసిఫ్‌ఖాన్, షమీమ్, అజ్మీర్ ఖాన్, హమీద్, షబ్బీర్, మక్సూద్ అలీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణితో సమస్యలకు పరిష్కార మార్గాలు

● ప్రజావాణిలో విజ్ఞప్తులు స్వీకరించిన కమిషనర్ త్రిళేశ్వర్ రావు



ప్రజావాణిలో విజ్ఞప్తులు స్వీకరిస్తున్న కమిషనర్ త్రిళేశ్వర్ రావు

మేడిపల్లి మేజర్ న్యూస్ (జూన్ 24)ః పీర్జాదిగూడ మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కమిషనర్ త్రిలేశ్వర్ రావు ప్రజల నుంచి ఫిర్యాదులు, వినతి పత్రాలను స్వీకరించారు. సుమారు 33 అర్జీలు అందాయని అధికారులు తెలిపారు. ప్రజా వాణిలో వచ్చే సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడమే ధ్యేయంగా తాము పనిచేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్వో శ్రీనివాస్ రెడ్డి, ఏఈ బిక్షపతి, టిపిఓ అలీ పాష తదితరులు పాల్గొన్నారు.

# కులం పేరుతో దూషించిన వ్యక్తిపై కేసు నమోదు చేయాలి



ఎస్ఐకి ఫిర్యాదు చేస్తున్న దృశ్యం

తాండూరు రూరల్, మేజర్‌న్యూస్ (జూన్ 24)ః తాండూర్ మండలం ఉదండాపూర్ గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో ఐదో తరగతి చదువుతున్న శరత్ అనే విద్యార్థిని ప్రభుత్వ స్కూల్లో అడ్మిషన్ తీసుకోకుండా కులం పేరుతో అవమానకరంగా మాట్లాడి రవీందర్ కుమార్ శర్మ పై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలనీ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కే శ్రీనివాస్ డిమాండ్ చేశారు. సోమవారం కరణ్ కోట్ పిఎస్‌లో ఎస్ఐకి ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జి నర్సింలు, బలరాం,సిఐటియు నాయకులు సురేష్, నర్సింలు, ఎస్ఎఫ్ఐ తాండూర్ డివిజన్ విద్యార్థి సంఘం నాయకులు దీపక్, సిరియాల కళ్యాణ్, శ్రీనివాస్, గ్రామ పెద్దలు శివరాజ్, వెంకట్రామ్ రాములు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

▶▶ తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్ 2లక్షల రుణమాఫీ తీర్మాణం ▶▶ 39 లక్షల మంది రైతన్నలకు రూ 31వేల కోట్ల రుణమాఫీ ▶▶ హర్షం వ్యక్తం చేసిన డోకూరి ప్రభాకర్‌రెడ్డి



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (జూన్ 24) : అన్నదాతకు మట్టికి ఉన్న అనుబంధానికి శిరస్సు వంచి అభివాదం తెలిపే తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సర్కార్ ఏక కాలంలో 2లక్షల రుణమాఫీ చేయడం ఆనందంగా ఉందని తలకొండపల్లి మండల కాంగ్రెస్ అధ్యాక్షులు డోకూరి ప్రభాకర్‌రెడ్డి హర్ష్యం వ్యంక్తం చేశారు. సోమవారం మండల కేంద్రంలో మండల కాంగ్రెష్ పార్టీ ఆద్యర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యాక్షులు డోకూరి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ రైతు బాంధవుడిగా నిలిచి ఇచ్చిన మాటకు కట్టుబడి రూ. 2 లక్షలు ఏకకాలంలో రుణమాఫీ చేయడం ఎంతో గొప్ప విషయమని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. తాజాగా సీఎం రేవంత్ రెడ్డి సర్కారు తీసుకున్న రైతు రుణమాఫీ నిర్ణయం కర్షక సోదరుల కళ్ళలో దీనత్వం తొలగి ధీరత్వం తొణికిసలాడుతున్నదనీ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిలో నిలువెల్లా రైతు స్వభావం నిండి ఉందనడానికి రైతురుణ మాఫీయే తార్కాణం అన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చాక కేసీఆర్ పాలనా సమయంలో రైతులు పడుతున్న అవస్థలను కళ్ళారా చూసిన సీఎం రేవంత్ రెడ్డి చెప్పిన ఒక్క మాట అండగా ఉంటానన్న ఒకే ఒక్క మాట లక్షలాది మంది రైతుల గుండెల్లో భారాన్ని దూరం చేసిందన్నారు. పంట పండక కొందరు, పండిన పంటకు గిట్టుబాటు ధర లభించక మరి కొందరు కడుపు మంటతో అల్లాడుతున్న వారికి భవిష్యత్‌పై భరోసాను కాంగ్రెస్ ప్రభుత్వం నింపిందన్నారు. కూడు లేక అల్లాడుతున్న వారిని కుండలో మెతుకై ఆదుకునేందుకు ఒక నాయకుడు ఉన్నాడనే నమ్మకం కలిగించిందనీ రేవంత్ రెడ్డిని కొనియాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేద సన్న చిన్న కారు రైతులకు ఆశాకిరణమయిందని, రైతుల ఆశలను సాకారం చేస్తూ కొండంత అండగా నిలిపచారన్నారు. తెలంగాణలో వ్యవసాయాన్ని పండుగలా మార్చారనీ, ప్రస్తుతం రైతు రుణ మాఫీ చేసిన నిర్ణయం సంచలనాత్మకమనే ఆయన అన్నారు. రైతుగా పుడితే తెలంగాణలోనే పుట్టాలన్న ఆకాంక్షను కర్షక సోదరులు వ్యక్తం చేస్తున్నారనీ ప్రభాకర్‌రెడ్డి అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 39 లక్షల రైతాంగానికి 31 వేల కోట్లలో రుణమాఫీ ఏకకాలంలో జరుగుతుందని ఇది ఎంతో సంచలనాత్మకమని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన అనతి కాలంలోనే ఇంత పెద్ద నిర్ణయం తీసుకోవడం ఆషామాషీ కాదని ప్రభాకర్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, పాలమూరు రైతుబిడ్డ ఎనుముల రేవంత్ రెడ్డి రైతు పక్షపాతి కాబట్టి ఆయన ఇచ్చిన హామీని నెరవేర్చుకుంటూ ఇంత గొప్ప నిర్ణయం చేసినందుకు ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు మోహన్ రెడ్డి, భగవాన్ రెడ్డి, డేవిడ్, డిగ్రీ కృష్ణ, రవీందర్ యాదవ్, అజీమ్, ఆరిఫ్, కేశవరెడ్డి, అంబాజీ, అజీజ్, కృష్ణ, కృష్ణారెడ్డి, శ్రీశైలం, ప్రదీప్ రెడ్డి, శేఖర్, వివిధ గ్రామాల నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగుల తరపున పోరాటం చేస్తే అరస్టులు చేస్తారా :? సేవెళ మహేందర్








శంషాబాద్, మేజర్‌న్యూస్ (జూన్ 24) : విధ్యార్థి నిరుధ్యోగ యువత కోసం టీజీపీఎస్సీ ముందు ధర్నా చేస్తు పోరాటం చేస్తున్న బీజేవైఎం నాయకులను అడ్డుకోవడమే కాకుండా ప్రభూత్వం చేస్తున్న దాడులను వ్యతిరేకిస్తు ఖండిస్తు... శంషాబాద్ బీజేవైఎం ఆద్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీజేవైఎం రాష్ట అధ్యక్షులు సేవెళ్ల మహేందర్ మాట్లాడుతు... నిరుధ్యోగుల కోసం ధర్నా చేస్తున్న బీజేవైఎం నాయకులపై ప్రభూత్వ దాడినీ బీజేవైం తరుపున ఖండిస్తున్నామన్నారు. ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విస్మరించి ఈ రోజు నిరుధ్యోగులను మోసం చేస్తున్నారన్నారు. ఎన్నికల హామీలను తక్షణమే నెరవేర్చాలి లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా ఉధ్యమం చేస్తామని డిమాండ్ చేశారు. గత ప్రభూత్వం నిరుధ్యోగులకు చేసిందేమీ లేదు అదేవిధంగా నేడు కాంగ్రెస్ ప్రభూత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరోసారి నిరుధ్యోగులను మోసం చేస్తుందన్నారు. తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి త్వరలో బుద్ధి చెపుతారన్నారు. బీజేవైఎం తెలంగాణ ప్రభూత్వాని ఇస్తున్న డిమాండ్‌లను వెంటనే నెరవేర్చాలన్నారు. గ్రూప్1 ప్రిలింస్‌లో 1.100 ప్రకారం క్వాలిఫై చేయాలి. గ్రూప్2 గ్రూప్3 నోటిఫికేషన్లలో పోస్టులు పెంచాలి. 25 వేల టీచర్ పోస్టులు మెగా డిఎస్సీని నిర్వహించాలి. జాబ్ క్యాలండర్‌ని వెంటనే నిర్వహించాలని డిఆమండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేవైం జిల్లా ఉపాధ్యక్షులు శ్రీను యాదవ్, శంషాబాద్ టౌన్, మండల అధ్యక్షులు వంశీ యాదవ్, బుక్క ప్రవీణ్ కుమార్, సిద్దు, ప్రదీప్, నర్సింగ్, సాయి, ప్రకాష్, ప్రశాంత్, సురేష్, ఆనంద్, వీరేష్, చిన్న, స్వామీ, శ్రీను నాయక్, రాహుల్, శివ, శ్రీకాంత్, హరీష్, వినేష్, మల్లికార్జున్, ప్రణవ్, పవన్, వరుణ్, తదితర బీజేవైఎం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అధిక ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలలపై వెంటనే చర్యలు తీసుకోవాలి : ఏబీవీపీ నాయకులు రాఘవేందర్

## ఏబీవీపీ ఆధ్వర్యంలో రేపు పాఠశాలలు బంద్‌కు పిలుపు



మహేశ్వరం,మేజర్‌న్యూస్(జూన్ 24): అధిక ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలలపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ నాయకులు రాఘవేందర్ అన్నారు. సోమవారం మండల కేంద్ర ంలో జూన్ 26 న ఏబీవీపీ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు పాఠశాలల బంద్ విజయవంతం చేయాలని మహేశ్వరం శాఖ ఆధ్వర్యంలో ఎంఈవో కృష్ణకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మహేశ్వరం నగర కార్యదర్శి జమాల్ పూర్ రాఘవేంద్ర మాట్లాడుతూ మహేశ్వరం మండలంలో ప్రవేట్ పాఠశాలల్లో అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని మహాశ్వరం మండలంలోని పలు ప్రవేట్ పాఠశాలలలో కార్పొరేట్ స్థాయి ఫీజులు దోపిడీ చేస్తున్నారని అన్నారు. పాఠశాలలోనే పుస్తకాలు, యూనిఫాం, అమ్ముతున్నారని విద్యను వ్యాపారంగా మారుస్తున్నారని అన్నారు. ఇటువంటి పాఠశాలలపై వెంటనే చర్యలు తీసుకోవాలని అన్నారు అదేవిధంగా మహేశ్వరం మండలం కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న శ్రీ చైతన్య పాఠశాల పై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు . అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని బుక్స్ యూనిఫామ్స్ అందజేయాలని అన్నారు. ఈ సందర్భంగా స్థానిక ఎంఈవో కృష్ణయ్య స్పందిస్తూ ఫీజులు దోపిడీ చేస్తున్న ప్రవేట్ పాఠశాలలపై చట్టపరంగా చర్యలు తీసుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం టౌన్ జాయింట్ సెక్రెటరీ రాజేష్ మహేశ్వరం నగర నాయకులు వంశీ, చరణ్, తదితరులు పాల్గొన్నారు.

# షాబాద్ పోలీసు స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన డిసిపి శ్రీనివాస్



షాబాద్ మేజర్ న్యూస్ ( జూన్ 24) : షాబాద్ మండల కేంద్రంలోని షాబాద్ పోలీస్ స్టేషన్ ను డిసీపీ శ్రీనివాస్ సోమవారం ఆకస్మిక తనిఖీ చేశారు. షాబాద్ మండలంలోని అన్ని గ్రామాలకు పెట్రోలింగ్ వాహనాలను పంపిణీ చేస్తామని చెప్పారు.గంజాయి, డ్రగ్స్ సరఫరా చేయడం చట్టరీత్య నేరమని అటువంటి ఆలోచనలు వచ్చిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పోలీస్ అధికారులను సైతం ప్రజా అవసరాలకు అనుగుణంగా పెంచుతామని అన్నారు.ప్రజలకు అన్ని వేళలో అందుబాటులో పోలీసులు వుంటారని,అవసరమైతే తన నంబర్ 8712663029 కి కాల్ చేసి సమాచారం అందించవచ్చని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎసిపి కిషన్, షాబాద్ సి ఐ కాంతరెడ్డి, ఎస్ ఐ లు మహేశ్వర్ రెడ్డి,నవీన్ రెడ్డి,ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# కులం పేరుతో దళిత బాలుడి పై దాడి



షాబాద్ మేజర్ న్యూస్ (జూన్ 24): మండలంలోని కేసారం గ్రామంలో మైనర్ బాలుడిపై విచక్షణ రహితంగా కొట్టడం జరిగింది.వివరాల్లోకి వెళ్ళితే...కేసరం గ్రామానికి చెందిన బ్యాగారి రాములు కొడుకు యాదగిరి(12 సం) 7 వ తరగతి చదువుతున్న బాలుడు తన స్నేహితులతో ఆడుకుంటూ అదే గ్రామంలోని పశమ్మగారి మధుసూదన్ రెడ్డి ఇంట్లోని జామ చెట్టుకు జామకాయలు టెంపుతుండగా రిటైర్డ్ ఉద్యోగి అయిన మధుసూదన్ రెడ్డి బాలుడిని పట్టుకొని కాళ్ళూ చేతులు కట్టి విచక్షణ రహితంగా కొట్టడం,తన్నడం చేశాడు.దీనితో బాలుని తల్లిదండ్రులు,గ్రామస్తులు ఇదేమిటి అని గ్రామంలో పంచాయతీ పెదడం అక్కడకి రమ్మని పిలిస్తే మధుసూదన్ రెడ్డి కుమారుడు జగన్మోహన్ రెడ్డి మీ మాల,మాదిగలతో మాట్లాడడం ఏంటిరా....అని కులం పేరుతో తిడుతూ మీకు దిక్కు వున్న చోట చెప్పుకొండని బెదిరించాడు.అనంతరం బాలుని తల్లిదండ్రులు స్థానికులు షాబాద్ పోలీస్ స్టేషన్ లో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కింద కేసు నమోదు చేయలని కోరగా సీఐ కాంతారెడ్డి కేసు నమోదు చేశారు.

# సత్వరమే వంతెన నిర్మాణ పనులు చేపట్టాలని జిల్లా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌కు వినతి



ఇబ్రహీంపట్నం, మేజర్ న్యూస్ (జూన్ 24): సత్వరమే వంతెన నిర్మాణ పనులు చేపట్టాలని జిల్లా రోడ్డు మరియు భవనాల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కు వినతి పత్రం అందజేసిన బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ రవీందర్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం శేరిగూడ గ్రామంలోని శ్రీ ఇందు ఇంజనీరింగ్ కళాశాల ముందు గత ప్రభుత్వం భారీ వర్షాల కారణంగా కొట్టుకపోయిన సాగర్ రహదారిని పటిష్టం చేయడం కోసం వంతెన నిర్మాణం మొదలు పెట్టింది. కానీ అదే ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లే వంతెన అసంపూర్తిగా మిగిలిపోయింది. వర్షాకాలం రానే వచ్చింది ఈసారి కూడా అవే భారీ వర్షాలు వస్తే పరిస్థితి ఏంటని అన్నారు. అసంపూర్తిగా నిలిచిన ఈ వంతెన వద్ద గంటల కొద్ది వాహనాలు నిలిచిన పట్టించుకునే నాథుడే లేడన్నారు. ఈ వర్షాకాలంలో భరీకి అతి భారీ వర్షాలు పడితే ప్రజలు ఇబ్బందులకు గురవుతారని, అలా జరగకుండా చూసే బాధ్యత ప్రభుత్వానిదే అని సూచించారు. అందుకుగాను వంతెన నిర్మాణ పనులు సత్వరమే మొదలుపెట్టి పూర్తి చేయాలని ప్రభుత్వానికి కోరారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం మండల అధ్యక్షులు శేఖర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా ఐటీ సెల్ కన్వీనర్ కే శశిధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## స్వదేశీ జాగరణ మంచ్ పూడూర్ మండల కన్వీనర్ ఉదానరావు ప్రేమ్ కుమార్



పూడూర్, మేజర్‌న్యూస్ (జూన్ 24): స్వదేశీ జాగరణ మంచ్ పూడూర్ మండల కన్వీనర్ గా ఉదానరావు ప్రేమ్ కుమార్ నియమితులయ్యారు. హైదరాబాద్ లోని కేశవ్ మెమోరియల్ ఇంజనీరింగ్ కళాశాల లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆడిటోరి యంలో నిర్వహించిన స్వదేశీ స్వావలం బన రాష్ట్ర సభలో ప్రేమ్ కుమార్ ని ఏకగ్రీ వంగా నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వదేశీ వస్తువులు వినియోగించుకోవాలని చెప్పారు. విదేశీ వస్తువులను పూర్తిగా నిషేదించి మన దేశంలో తయ్యారైనా వివిధ రకాల వస్తువులు వాడితే మన భారతదే శానికి ఎంతో గర్వకారణమన్నారు. యువత స్వదేశంలో స్వయం ఉపాధి పొంది ఆర్థికంగా ఎదగాలన్నారు. ఆలాంటి వాటిని ఆవిష్కరణ చేసుకోవా లన్నారు. ముఖ్యంగా యువతను భావి భారతాన్ని పర్యావరణ పరిరక్షణ వైపు మళ్లించేందుకు దోహదపడుతుందన్నారు. స్వయం సుస్థిరాభివృద్ధి, మహిళ సాధికారత, నేషనల్ ఫస్ట్ స్వదేశీ మస్ట్ అనే నినాదంతో యనంద రం ముందుకు వెళ్ళేలా కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్వదేశీ జాగరణ మంచ్ దక్షిణ మద్యక్షేత్ర ప్రముఖ్ జగదీష్ జీ, తెలంగాణ రాష్ట్ర కో కన్వీనర్ ఈశ్వర్, విభాగ్ కన్వీనర్ ప్రభాకర్ రెడ్డి జిల్లా కన్వీనర్ భానూరీ మహేందర్రెడ్డిల చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్నారు.

## ఏసీఆర్ భృంగి కళాశాల విద్యార్థి పి.కీర్తికి స్టేట్ ఫస్ట్ ర్యాంక్

● అభినందించిన కళాశాల కార్యదర్శి ఏ.ప్రమీల చంద్రశేఖర్



వికారాబాద్,మేజర్ న్యూస్(జూన్ 24): సోమవారం ప్రకటించిన ఇంటర్ ఫలితాలలో వికారాబాద్‌లోని ఏసీఆర్ బృంగీ కళాశాల విద్యార్థి పి.కీర్తి బిపిసిలో 438/440 మార్కులు సాధించి రాష్టంలో మొదటి ర్యాంకు సాధించింది.రాష్ట్రంలో మొదటి ర్యాంకు సాధించిన కీర్తిని కళాశాల కార్యదర్శి ఏ.ప్రమీల చంద్రశేఖర్ అభినందించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఈ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే తమ లక్ష్యమని తెలిపారు.ఈ సంవత్సరం నుండి కళాశాలలో నీట్/ఐఐటి,జెఈఈ పోటీ పరీక్షలకు కోచింగ్ ను అందిస్తున్నామన్నారు. మంచి మార్కులు సాధించిన విద్యార్థులను వారి తల్లదండ్రులకు మరియు అధ్యాపక భృందానికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్ కుమారస్వామి,శివప్రసాద్,ప్రిన్సిపాల్ రమాదేవి,మహేందర్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి,కృష్ణయ్య,భూపాల్,వెంకటేశ్, స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

## నాయిబ్రాహ్మణ సంఘం కమ్యూనిటీ హాల్ స్థలంపై వివాదం

రహ్మత్‌నగర్ , మేజర్ న్యూస్.. జూబ్లీహిల్స్ నియోజకవర్గం నాయిబ్రాహ్మణ సేవా సంఘం కమ్యూనిటీ హాల్ నిర్మణానికి ప్రభుత్వం కేటాయించిన 120 గజాల స్థలంపై ఇప్పుడు వివాదం చోటుచేసుకుంది. ఈ మేరకు సంఘం కమిటీ సభ్యులు మాట్లాడుతూ నాయిబ్రాహ్మణుల విజ్ఞప్తి మేరకు డివిజన్ పరిధిలోని ఆరోగ్యనగర్‌లో గల సర్వే నంబర్ 126లో ఉన్న 120 గజాల ప్రభుత్వ స్థలాన్ని గత సంవత్సరం జూలైలో రెవెన్యూ, మున్సిపల్ శాఖ అధికారలు, కార్పొరేటర్ సీఎన్.రెడ్డి సమక్షంలోఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ నాయిబ్రాహ్మణ సంఘమునకు కేటాయిస్తు శంకుస్థాపన చేసి ప్రభుత్వ నిధులతో కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేపడతామని సంఘం నాయకులకు హామీ ఇచ్చారు. ఈ మేరకు ప్రతిపాదనలు, శాఖా పరమైన అనుమతుల కోసం చర్యలు ప్రారంభించారు. ఈ స్థలాన్ని తమ ఖర్చులతో అభివృద్ధి పరుచుకొని ఒక కట్టెల షెడ్డు ఏర్పాటు చేసుకున్నాము. నాటి నుండి నాయిబ్రాహ్మణ సంఘం ఇక్కడ గణేష్ ఉత్సవాలు, స్వాతంత్ర దినోత్సవం లాంటి కార్యక్రమాలు నిర్వహించుకుంటున్న క్రమంలో సైలెంట్ ఆవేదన వ్యక్తం చేశారు.

## కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట నిలబెట్టుకుంది : బండి రమేష్

▶▶ రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం.. శేరి సతీష్ రెడ్డి

▶▶ సీఎం రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం

▶▶ రెండు లక్షల రుణమాఫీ చేసినందుకు కృతజ్ఞతలు

▶▶ కూకట్ పల్లి రైతు బజార్ లో హర్షం వ్యక్తం చేసిన రైతులు

కూకట్ పల్లి మేజర్ న్యూస్, ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ పార్టీ నిలబెట్టుకుందని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే బండి రమేష్ అన్నారు.తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి చిత్ర పటానికి కూకట్ పల్లి రైతు బజార్ లో పాలాభిషేకం చేశారు.గత ఎన్నికల్లో రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేస్తానని మేనిఫెస్టోలో పెట్టిన నేపథ్యంలో ఇచ్చిన మాట ప్రకారం సీఎం రేవంత్ రెడ్డి రెండు రోజుల క్రితం మంత్రివర్గ సమావేశం ఏర్పాటుచేసి ఏకగ్రీవంగా రైతులకు రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేస్తామని తీర్మానం చేశారు. దీనికి హర్షం వ్యక్తం చేస్తూ కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు షేరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో కూకట్ పల్లి రైతు బజార్ లో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి రైతులు కాంగ్రెస్ నేతలు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ బండి రమేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతు పక్షపాతి ప్రభుత్వం అన్నారు. ఇచ్చిన హామీని సీఎం రేవంత్ రెడ్డి 2 లక్షల రుణమాఫీ చేయించడం ఇది చరిత్రలో సురిస్థిరమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను ప్రోత్సహిస్తూ వారికి ఇబ్బందులు తలెత్తితే ఆదుకునే ప్రభుత్వమని ఈ సందర్భంగా తెలిపారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం మూలంగా ఎంతో మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు. అయినప్పటికీ కెసిఆర్ ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోలేదన్నారు. నిరంతరం ప్రజల కోసం పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై టిఆర్ఎస్ నేతలు తరచు విమర్శలు చేస్తూ ప్రజలకు దూరమవుతున్నారని ఇక ఆ పార్టీ దుకాణం బంద్ అవుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అసలైన నిరుపేదల కోసం పనిచేస్తుందన్నారు. ఇచ్చిన మాట ప్రకారం హామీలను అమలు చేసే కాంగ్రెస్ పార్టీ పక్షాన ప్రజలు ఉన్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు కార్యక్రమంలో పాల్గొన్నవారు డివిజన్ ప్రెసిడెంట్ ప్రవీణ్ కుమార్, అరవింద్ రెడ్డి, రజితమ్మ, జోజమ్మ ,మేకల మైకల్, సంజీవరావు, బాబ్జి కుమార్, రేష్మ బి బ్లాక్ అధ్యక్షురాలు, నాగమల్లేశ్వరరావు, రవికుమార్, నలిని కాంత్, శివ చౌదరి , రాజేందర్, అబ్దుల్ బాకీ, ఎక్స్ కౌన్సిలర్ చంద్రశేఖర్, బండి సుధా, క్రిస్టఫర్, లుంగీ రాజు, శైలేష్ యాదవ్, రాజేష్ గౌడ్, అక్బర్,వెంకటేశ్వరరావు, సుందరి, రేణుక, రమ్య, పద్మావతి, నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## ఐదు రోజులపాటు జరిగే సహజ యోగ మహోత్సవ కార్యక్రమాలకు తరలి రండి

▶▶ ఈనెల 26 నుంచి 30 వరకు సహజ యోగ మహోత్సవం

▶▶ రాష్ట్ర కమిటీ అధ్యక్షులు గౌరు కృష్ణ వెల్లడి

హిమాయత్ నగర్,ప్ మేజర్ న్యూస్ : దైనందిన జీవితంలో మనిషి ఎదుర్కొంటున్న శారీరక, మానసిక, భావోద్వేగ సమస్యల పరిష్కారానికి, ఆధ్యాత్మిక సంతృప్తిని పొందేందుకు సహజ యోగ సాధన ఉపయోగపడుతుందని సహజ యోగ రాష్ట్ర కమిటీ అధ్యక్షులు గౌరు కృష్ణ పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఇతర సభ్యులతో కలిసి ఆయన మాట్లాడారు.. పరమ పూజ్య శ్రీ మాతాజీ నిర్మలాదేవి స్థాపించిన సహజ యోగ సుమారు 170 దేశాలలో వ్యాపించి సహజ యోగ ధ్యాన కేంద్రాలను స్థాపించబడ్డాయని తెలిపారు. ఈనెల 26 నుండి 30 వరకు ఐదు రోజులపాటు " హైదరాబాద్ రియలైజేషన్ టూర్ " పేరిట కార్యక్రమాల నిర్వహణ ఉంటుందని అన్నారు. వివిధ దేశాలు, రాష్ట్రాల నుంచి వచ్చిన దాదాపు 500 మంది ప్రతినిధులు ఈ యోగా కార్యక్రమాల్లో పాల్గొంటున్నారని తెలిపారు. ఉదయం నుంచి సాయంత్రం 4 గంటల వరకు సహజ యోగ పరిచయ కార్యక్రమాలు మరియు స్ట్రెస్ మేనేజ్మెంట్ తరగతులు నిర్వహిస్తామని చెప్పారు. వీటిని వివిధ కళాశాలలు ,పాఠశాలల్లో చేపట్టనున్నట్టు వెల్లడించారు. సాయంత్రం మెగా సహజ యోగ పరిచయ మరియు సంగీత కార్యక్రమాలు జరగనున్నట్లు తెలిపారు. 28న సరూర్నగర్ ఇండోర్ స్టేడియం, 29న నిజాం కాలేజ్ గ్రౌండ్, 30న చందానగర్ లోని పీజేఆర్ స్టేడియంలో సాయంత్రం ఐదు గంటలకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాలకు హైదరాబాద్ మరియు తెలంగాణ వ్యాప్తంగా ఉన్న ప్రతి ఒక్కరూ ఈ సహజ యోగ కార్యక్రమాలలో పాల్గొని ప్రయోజనాలను ఆస్వాదించ వలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఉచితంగా ఇటువంటి రుసుము లేకుండా తాము ఈ యోగా కార్యక్రమాల్లో పాల్గొనే అవకాశాన్ని కల్పిస్తున్నామని చెప్పారు. ఈ సందర్భంగా హైదరాబాద్ రియలైజేషన్ టూర్ కి సంబంధించిన బ్రోచర్ని మీడియా సమావేశంలో ఆవిష్కరించారు. మరిన్ని వివరాల కొరకు 8 9 8 8982200 ను సంప్రదించాలని కోరారు.

## రాష్ట్ర స్పోర్ట్స్ స్కూల్లో చేరేందుకు మండల స్థాయి ఎంపికలను నిర్వహించిన పీఈటీలు



శామీర్ పేట,మేజర్ న్యూస్( జూన్,24) : ఎంఈఓ వసంత కుమారి ఆదేశాల మేరకు శామీర్ పేటలోని మినిస్టేడియం లో సోమవారం రాష్ట్ర స్పోర్ట్స్ స్కూల్లో చేరేందుకై శామీర్ పేట, మూడుచింతలపల్లి మండలాల స్థాయి క్రీడాకారుల ఎంపికలను పీఈటీలు నిర్వహించారు. తూంకుంటలోని రాష్ట్ర స్పోర్ట్స్ స్కూల్లో ఈ సారి అకాడమిక్ ఇయర్లో అడ్మిషన్ పొందేందుకై ఎంఈఓ వసంత కుమారి ఆధ్వర్యంలో మండలంలోని పిఈటీలు సత్తిరెడ్డి, సునీల్, స్వేత, గోపాలాచారి, రాధికరెడ్డి, వరలక్ష్మీ,శ్రీనివాస్ లు అర్హత గల విద్యార్థులకు పలు క్రీడల ఎంపికల పరీపక్షలను నిర్వహించారు. కాగా శామీర్ పేట మండలానికి చెందిన 9 మంది, మూడుచింతలపల్లి మండలానికి చెందిన ముగ్గురు విద్యార్థులను రాష్ట్ర స్పోర్ట్స్ స్కూల్లో చేరేందుకు మండల స్థాయి క్రీడల అర్హత పరీక్షల్లో ఎంపిక చేసినట్లు ఎంఈఓ వెల్లడించారు.



## ఆర్థిక సాయం అందజేసిన రైతు సహకార సంఘం చైర్మన్ మధుకర్ రెడ్డి



శామీర్‌పేట, మేజర్ న్యూస్ (జూన్ 24): శామీర్‌పేట రైతు సహకార సంఘం సభ్యుడు శామీర్‌పేట గ్రామానికి చెందిన దొంతరబోయిన నర్సింహ ఇటీవల ప్రమాదవశాతు మృతి చెందాడు. ఈ సందర్భంగా సోమవారం రైతు సంఘం చైర్మన్ మధుకర్ రెడ్డి, వైస్ ఛైర్మన్ ఐలయ్యయాదవ్, డైరెక్టర్ భూమిరెడ్డి లు మృతుడు నర్సింహ బాధిత కుటింభీకులను ఓదార్చి వారికి రూ.6 వేల నగదును ఆర్థిక సాయం కింద అందజేశారు. ఈ డబ్బును సద్వినియోగం చేసుకోవాలని వారు బాధిత కుటింభీకులకు చెప్పారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం సీఈఓ నర్సింలు, రైతులు పాల్గొన్నారు.

## పెద్ద చెరువు నుంచి రైతులకు సాగునీరు విడుదల శామీర్‌పేట ఎంపీపీ ఎల్లుబాయి



శామీర్‌పేట, మేజర్ న్యూస్ (జూన్ 24) : రైతులు వరి పంటలు సాగు చేసుకోవడానికి సాగునీటిని ఎంపీపీ ఎల్లుబాయి విడుదల చేశారు. ఈ వర్షాకాలం పంటలకు కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలోని శామీర్‌పేట పెద్ద చెరువు నుంచి సోమవారం సాగునీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ పెద్ద చెరువు పరిధిలోని వ్యవసాయ భూములలో రైతులు వర్షాకాలం సీజన్ కింద వరి పంటను సాగు చేసుకోవడానికి ఈ నీటిని సద్వినియం చేసుకోవాలని తెలిపారు. కాలేశ్వరం ప్రాజెక్ట్ శామీర్‌పేట డివిజన్ డీఈఈ రవికాంత్ మాట్లాడుతూ శామీర్‌పేట పెద్ద చెరువు పరిధిలో ప్రస్తుత వర్షాకాలం సీజన్లో 1100 ఎకరాల విస్తీర్ణంలో వరి పంటను సాగు చేసుకునేలా నీటిని విడుదల చేసినట్లు చెప్పారు. రైతులు ఈ కాళేశ్వరం ప్రాజెక్టు సాగునీరును వినియోగించుకొని వరి పంటలను సాగు చేసుకోవాలని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో కాళేశ్వరం ప్రాజెక్ట్ శామీర్‌పేట డివిజన్ ఏఈ రాజీవ్ కుమార్ సింగ్, శామీర్‌పేట ఎంపీటీసీ సభ్యుడు సాయిబాబ, రైతు సహకార సంఘం వైస్ చైర్మన్ ఐలయ్య యాదవ్, డైరెక్టర్ భూమిరెడ్డి, శామీర్‌పేట కట్ట మైసమ్మ ఆలయ కమిటీ చైర్మన్ అశోక్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# వీధికుక్కలు ఉన్నాయి జాగ్రత్త..!

- వీధుల్లో ప్రమాదకరంగా తిరుగుతూ ఆందోళనకు గురి చేస్తున్న వైనం
- వీధికుక్కల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతున్న ప్రజలు


వీధుల్లో దాడులకు సిద్ధంగా ఉన్న కుక్కలు

గండిపేట్, మేజర్‌న్యూస్ (జూన్ 24) : తల్లిదండ్రులారా తమ పిల్లలు ఇంటి ఆవరణలో ఆడుకుంటున్నారా..! ఓ కంట కనిపెడుతూ ఉండండి. లేకపోతే వీధికుక్కలు తమ చిన్నారులను పీక్కుతింటాయి. ద్విచక్ర వాహనాలపై, నడుచుకుంటూ వెళ్తున్నారా.. జాగ్రత్త వీధికుక్కలు మీపై మూకుమ్మడిగా దాడి చేస్తాయి అని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ ప్రజలు అంటున్నారు. ఈ మధ్య కాలంలో వీధికుక్కల దాడులు పెరిగిపోవడంతో కార్పోరేషన్ ప్రజలు వీధుల్లో తిరగాలంటే భయపడుతున్నారని అన్నారు. కార్పోరేషన్ పరిధిలోని ప్రతి వీధిలో 15 నుంచి 20 కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయని వెల్లడించారు. వీధుల్లో నుంచి ద్విచక్ర వాహనాలు, నడుచుకుంటూ వెళ్లాంటే ఎటు నుంచి మూకుమ్మడిగా వచ్చి దాడులు చేస్తాయోనని ప్రాణాలను గుప్పెట్లో పెట్టుకొని వెళ్లాల్సి వస్తున్న పరిస్థితి నెలకొందని వెల్లడించారు. ఈ మద్యకాలంలో బండ్లగూడ ప్రాంతంలో వీధిలో ఆడుకుంటున్న చిన్నారిపై విచక్షణారహితంగా దాడి చేసి ఆ చిన్నారితో పాటు మరో ఐదారు మందిపై దాడి చేశాయి. ఈ ఘటనకు మేయర్ స్వయంగా స్పందించి కుక్క దాడిలో గాయపడిన వారిని పరామర్శించి ఆర్థిక సాయం కూడా చేశారు. ఇలా చెప్పుకుంటూ పోతే బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్‌లో ఎన్నో ఘటనలు చోటుచేసుకున్నాయని అన్నారు. ఈ విషయంపై మున్సిపల్ అధికారులను వివరణ కోరగా తాము వీధికుక్కలకు వ్యాక్సిన్ వేయిస్తున్నామని, ఆపరేషన్లు కూడా చేయిస్తున్నామని చెప్పి చేతులు దులుపుకుంటున్నారని అన్నారు. కానీ క్షేత్రస్థాయిలో కార్పోరేషన్‌లో ఏ ప్రాంతంలో కూడా వీధికుక్కలు తగ్గిన దాఖలాలు లేవని స్థానికులు తెలుపుతున్నారు. దీనికి తోడు జంతు ప్రేమికులు వాటికి ఆహార పదార్థాలు వేసి మరిన్ని వీధికుక్కలను పెంచుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలా కుక్క కాటుకు ప్రాణాలు పోగొట్టుకోవాల్సిందేనని ప్రశ్నిస్తున్నారు. వీటికి నియంత్రణ చర్యలు తీసుకుంటారా లేదా అని కార్పోరేషన్ అధికారులను నిలదీస్తున్నారు. ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త రాధాకృష్ణ మాట్లాడుతూ.. వీధికుక్కల నియంత్రణకు ప్రయత్నిస్తే జంతు ప్రేమికులు అడ్డు తగులుతారు. ప్రజల మీద దాడులు చేస్తే ప్రజలు అధికారుల తీరుపై మండిపడుతున్నారన్నారు. కరవపోతే కప్పకు కోపం, విడవపోతే పాముకు కోపంలా వీధికుక్కల వ్యవహారం ఉందన్నారు. మణికొండలో మహిళపై వీధికుక్కల దాడి ఘటన పట్ల ఆయన విచారణ వ్యక్తం చేశారు. వీధికుక్కలకు ఏబీసీ/ రేబీస్ వ్యాక్సిన్ ఇచ్చినంత మాత్రాన కుక్కల దాడుల నుంచి ప్రజలను కాపాడటం కష్టమని అన్నారు. జంతు ప్రేమికులకు వీధికుక్కలను పెంచాలంటే ప్రతి మున్సిపాలిటీలో ప్రభుత్వ స్థలాన్ని కేటాయించి దాని చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేసి అందులో వీధికుక్కలను ఉంచి వాటికి ఆహార పదార్థాలు అందేలా చూస్తే బాగుంటుందని సూచించారు. ఇలా వీధుల్లో ఉన్న కుక్కలకు ఆహార పదార్థాలు వేయడం వల్ల అవి పెరిగి ప్రజలపై దాడులు చేస్తున్నాయని అన్నారు. ఈ దిశగా ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ యంత్రాంగం ఆలోచించి వీధికుక్కల దాడి నుంచి ప్రజలను కాపాడే చర్యలు చేపట్టాలని ఆయన కోరారు.


సామాజిక కార్యకర్త రాధాకృష్ణ

# ఎమ్మెల్సీకి ఘన సన్మానం



షాద్‌నగర్, మేజర్ న్యూస్ (జూన్ 24): పాలమూరు ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్‌రెడ్డిని షాద్‌నగర్ మున్సిపాలిటీ కౌన్సిలర్ కానుగు అంతయ్య సన్మానించారు. ఈ సందర్భంగా నవీన్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాలు, పూలమాలలతో సత్కరించారు. పాలమూరు ఎమ్మెల్సీగా విజయం సాధించిన నవీన్‌రెడ్డి ఈ ప్రాంత ప్రగతికోసం పాటుపడతారన్నారు. మండలిలో ప్రజా సమస్యలను వివరించి ప్రభుత్వ తీరును ఎండగట్టే శక్తి ఆయనకు ఉందని, నవీన్‌రెడ్డి సేవలను నియోజకవర్గం పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలన్నారు. అనంతరం తిరుపతి ప్రసాదాన్ని ఆయనకు అందజేశారు. ఈ కార్యక్రమంలో నందిగామ శ్రీనివాస్, జుట్టు బాలరాజ్, గుల్లపల్లి జగన్, గాండ్ల సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

# మేధా పాఠశాలను ముట్టడించిన ఏబీవీపీ

షాద్‌నగర్, మేజర్ న్యూస్ (జూన్ 24): పట్టణంలోని మేధా పాఠశాలను ఏబీవీపీ నేతలు ముట్టడించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ జిల్లా కన్వీనర్ మహేష్ మాట్లాడుతూ.. పాఠశాలలో చదువుతున్న 5వ తరగతి విద్యార్థి అర్మాన్ విద్యుద్ఘాతానికి గురవడం పాఠశాల నిర్వహకుల నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. పాఠశాల నిర్వహకులు విద్యార్థుల విషయంలో తగిన చర్యలు తీసుకోకపోవడంతోనే ఘటన చోటు చేసుకుందన్నారు. కానీ పాఠశాల యజమాన్యం మాత్రం విద్యార్థి పాఠశాలకు వచ్చేందుకు ఇష్టంలేక తప్పించుకుపోయే ప్రయత్నంలో ట్రాన్స్‌ఫార్మర్‌కు తగిలాడని అబద్దాలు చెబుతున్నారన్నారు. విద్యార్థి కుటుంబానికి న్యాయం జరిగే వరకు ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఏబీవీపీ నేతలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం నాయకుడు సాయితోపాటు ఏబీవీపీ నేతలు పాల్గొన్నారు.

# వానాకాలం పంటల సాగుపై రైతులకు అవగాహన





ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (జూన్ 24): ఆమనగల్లు మండలం రాంనుంతల గ్రామంలో సోమవారం సహాయ వ్యవసాయ సంచాలకురాలు ఆదిలక్ష్మి, మండల వ్యవసాయాధికారిణి అరుణకుమారిల ఆధ్వర్యంలో వానాకాలం పంటల సాగుపై రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాజేంద్రనగర్ ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం వరి ప్రధాన శాస్త్రవేత్త సి.హెచ్ దామోదర్ రాజు, మృత్తిక శాస్త్రవేత్త పవన్ చంద్రరెడ్డిలు హాజరై రైతులతో వానకాలం సంబంధించి వరి పంటలు వేసిన రైతులకు సలహాలు, సూచనలిచ్చారు. ఈ సందర్భంగా రాంనుంతల గ్రామాన్ని ప్రధాన శాస్త్రవేత్త దత్తత గ్రామంగా ప్రకటించడం జరిగింది. ఇందులో భాగంగా రైతులకు రాబోయే మూడు సంవత్సరాల వరకు వ్యవసాయపరమైన సలహాలు, సూచనలు అందజేయడం జరుగుతుందని తెలిపారు. ప్రధాన శాస్త్రవేత్త దామోదర్ రాజు మాట్లాడుతూ రైతులు విత్తన ఎంపిక మొదలు పంటల సాగులో పాటించాల్సిన జాగ్రత్తలు, మట్టి నమూనా సేకరణ, భూసార పరీక్షలతో కలిగే లాభాలు తదితర అంశాలపై రైతులకు క్షుణ్ణంగా వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయవిస్తరణ అధికారులు శివతేజ, మీనాక్షి , రైతులు గడిగె సత్తయ్య, గుండమోని నర్సింహ్మా, పుట్టి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# అనూహ్య రెడ్డికి 'సేవారత్న-2024' అవార్డు

- కొన్ని సం.లుగా ఫౌండేషన్ ద్వారా సేవా కార్యక్రమాలు
- డా.జి.అనూహ్య సేవల్ని గుర్తించిన యూకే పార్లమెంట్




హిమాయత్‌నగర్, మేజర్ న్యూస్ : నగరానికి చెందిన కోవిధ సహృదయ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు, ప్రముఖ సంఘ సేవకురాలు, కళాబంధు డాక్టర్ జి.అనూహ్య రెడ్డికి అరుదైన అవార్డు లభించింది. సేవారంగంలో విశేషమైన సేవలందించినందుకు గాను యూకే పార్లమెంట్ ఆమెను '2024 సేవారత్న' (జ్యూవెల్ ఆఫ్ సర్వీసు)అవార్డుతో సత్కరించింది. గతంలో ప్రతిష్టాత్మకమైన 'ప్రైడ్ ఆఫ్ ఇండియా', 'సేవా సామ్రాగ్రి', 'సేవా కౌముధి', 'సేవా భూషణ్' వంటి అవార్డులను సైతం అనూహ్య రెడ్డి అందుకున్నారు. సోమవారం లండన్ పార్లమెంట్ వేదికగా హౌజ్ ఆఫ్ లార్డ్‌లో వరల్డ్‌కప్ క్రికెట్ కౌన్సిల్(డబ్ల్యూసీసీ) యూకే చైర్మన్ డాక్టర్ హరి ఓమ్‌త్యాగి, లండన్ మాజీ ఎంపీ పాల్ స్కలీలు, పార్లమెంట్ బృందం అనుహ్య రెడ్డికి ఈ అవార్డులను ప్రదానం చేశారు. ఈసందర్భంగా అనూహ్య రెడ్డి మాట్లాడుతూ... ఫౌండేషన్ ద్వారా పేదలకు నిజాయితీగా సేవలు అందించినందుకు తనకు ఈ గుర్తింపు దక్కిందన్నారు. 2014 నుంచి 'కోవిద సహృదయ ఫౌండేషన్' తాను ద్వారా బడుగు, బలహీన వర్గాల ప్రజలకు నిస్వార్థంగా సేవలందించడం వలనే ఈ అవార్డుకు అర్హత లభించిందన్నారు. ఎంజీఎల్ అడ్వైర్టైజ్మెంట్ జ్యూరీ మెంబర్స్ గగ్నీత్ కోర్, నితేష్ అరోరాలకు ప్రత్యేక ధన్యవాదలు తెలిపారు. ఈ అవార్డు అందుకునేలా సహకరించిన ప్రజలకు, ఫౌండేషన్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలుపుతూ అవార్డు వారికే అంకితం అంటూ అనూహ్య రెడ్డి తెలిపారు.

# భూదాన్ భూముల అన్యాక్రాంతంపై హై కోర్ట్ జడ్జితో విచారణ జరిపించాలి

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలో వందల కోట్ల విలువైన భూదాన్ భూముల అన్యాక్రాంతంపై హై కోర్ట్ జడ్జి తో విచారణ జరిపించాలని సిపిఐ జాతీయ కార్యదర్శి, మాజీ ఎంపీ సయ్యిద్ అజీజ్ పాషా డిమాండ్ చేసారు. పేదలకు చెందవలసిన భూదాన భూములను రక్షించవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని అయన అన్నారు. తెలంగాణ సర్వోదయ మండలి 3 వ రాష్ట్ర మహాసభ బషీర్ బాగ్ దేశోద్ధారక భవన్, సురవరం ప్రతాప్ రెడ్డి హాల్ లో రాష్ట్ర అధ్యక్షులు ఆర్. శంకర్ నాయక్ అధ్యక్షతన విజయవంతంగా జరిగింది. ఈ మహాసభ కు సిపిఐ జాతీయ కార్యదర్శి, మాజీ ఎంపీ సయ్యిద్ అజీజ్ పాషా ముఖ్యఅతిథిగా, అఖిల భారత సర్వ సేవ సంఘ్ మేనేజింగ్ ట్రస్టీ షేక్ హుస్సేన్, దక్షిణ భారత సమన్వయకర్త మోటూరి కృష్ణ ప్రసాద్ ప్రత్యేక అతిథులతోపాటు మండలి రాష్ట్ర నేతలు గిరి ప్రసాద్, మునీరుద్దీన్, షేక్ మహమూద్, యాదమ్మ, ఫైమీద వేదికపై ఆసీనులైనారు. ఈ సందర్భంగా సయ్యిద్ అజీజ్ పాషా మాట్లాడుతూ ... భూమిలేని పేదలకు భూములు పంపిణి చేసేందుకు స్వాతంత్ర సమరయోధుడు ఆచార్య వినోబా భావే భూస్వాముల నుండి సేకరించిన వేలాది భూములు గత ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల కబ్జాకు గురైయ్యాయని ఆవేదన చెందారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం బరితెగించి ఏకంగా భూదాన భూములను ప్రైవేట్ పరిశ్రమలకు కేటాయించిందని ఆరోపించారు. నూతనంగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం తక్షమే స్పందించి భూదాన యజ్ఞ బోర్డు ను పునరుద్ధరించి, కబ్జాలకు గురైన భూదాన భూములను తిరిగి స్వాధీనం చేసుకొవాలని కోరారు.